**విలేఖరులు కావలెను**

ప‌త్రికా రంగం లో స‌రికొత్త సంచ‌ల‌నం..
మా జ‌న స‌ముద్రం..
ప్ర‌తి అక్ష‌రం జ‌నం కోసం మా నినాదం..
అనుక్ష‌ణం ప్ర‌జా ప్ర‌యోజ‌న‌మే మ‌రియు సంక్షేమ‌మే ల‌క్ష్యంగా ముందుకు సాగ‌నున్న మా ప‌త్రిక లో ప‌నిచేయుట‌కు ఆంధ్ర‌ప్ర‌దేశ్ మ‌రియు తెలంగాణ జిల్లాలు,మండ‌లాల వారీగా విలేఖ‌రులు కావ‌లెను..సామాజిక స్పృహ‌,వార్త‌ల సేక‌ర‌ణ ప‌ట్ల మ‌క్కువ‌.. నిజాయితీ ఇవే మా విలేఖ‌రుల‌కు ఉండ‌వ‌ల‌సిన ముఖ్య అర్హ‌త‌లు..!
సంప్ర‌దించండి.. 9494184136

RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి: 02 | సంచిక : 359 | శనివారం, మార్చి 23, 2024 | RNI NO: APTEL16151 | పేజీలు : 8 | వెల : 2

## కేజ్రీవాల్ పిటిషన్ పై అత్యవసర విచారణ..
## పిటిషన్ ను ప్రత్యేక బెంచ్ కు కేటాయించిన సీజేఐ



**ఈడీ తనను అరెస్ట్ చేయడంపై సుప్రీంకోర్టులో కేజ్రీవాల్ పిటిషన్**

**పిటిషన్ పై అత్యవసర విచారణకు అంగీకరించిన సుప్రీంకోర్టు**

**నిన్న రాత్రి కేజ్రీవాల్ ను అరెస్ట్ చేసిన ఈడీ**

ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసులో తనను అరెస్ట్ చేయడాన్ని ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ సుప్రీంకోర్టులో సవాల్ చేశారు. ఈ పిటిషన్ పై అత్యవసర విచారణ జరిపేందుకు సుప్రీంకోర్టు అంగీకరించింది. కేజ్రీవాల్ దాఖలు చేసిన పిటిషన్ ను ప్రత్యేక బెంచ్ కు సీజేఐ చంద్రచూడ్ కేటాయించారు. ఈ పిటిషన్ ను జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ ఎంఎం సుందరేశ్, జస్టిస్ బేలా త్రివేదీలతో కూడిన ప్రత్యేక ధర్మాసనం విచారించనుంది. నిన్న రాత్రి కేజ్రీవాల్ ను ఈడీ అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. ఈడీ తనను అరెస్ట్ చేయకుండా ఆదేశాలు ఇవ్వాలంటూ కేజ్రీవాల్ వేసిన పిటిషన్ ను నిన్న విచారించిన ఢిల్లీ హైకోర్టు... ఈడీ అరెస్ట్ నుంచి రక్షించడానికి ఆదేశాలు ఇవ్వలేమని స్పష్టం చేసింది. ఈ తీర్పు వెలువడిన గంటల వ్యవధిలోనే కేజ్రీవాల్ నివాసానికి ఈడీ అధికారులు చేరుకున్నారు. దాదాపు రెండు గంటల విచారణ అనంతరం ఆయనను అదుపులోకి తీసుకుని ఈడీ ప్రధాన కార్యాలయానికి తరలించారు. కాసేపట్లో రౌస్ అవెన్యూ కోర్టులో కేజ్రీవాల్ ను ప్రవేశ పెట్టబోతున్నారు. కేజ్రీవాల్ ను 10 రోజుల కస్టడీకి ఈడీ కోరే అవకాశం ఉంది.



## నాగర్ కర్నూల్ బరిలో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

**మెదక్ నుంచి పోటీ చేయనున్న ఎమ్మెల్సీ వెంకట్రామిరెడ్డి**

**ఇప్పటి వరకు 13 స్థానాలకు అభ్యర్థులను ఖరారు చేసిన గులాబీ బాస్**

లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీ తన అభ్యర్థులను ఖరారు చేసే పనిలో ఉంది. ఇప్పటికే 11 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించగా.. తాజాగా మరో రెండు స్థానాలకు అభ్యర్థులను ఖరారు చేసింది. ఇందులో కీలకమైన మెదక్ స్థానం నుంచి ఎమ్మెల్సీగా ఉన్న మాజీ ఐఏఎస్ అధికారి వెంకట్రామి రెడ్డిని ఖరారు చేశారు. ఇక నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గం నుంచి ఇటీవలే బీఎస్పీకి రాజీనామా చేసి బీఆర్ఎస్ పార్టీలో చేరిన మాజీ ఐపీఎస్ అధికారి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌కు అవకాశం ఇచ్చింది. రాష్ట్రంలో మొత్తం 17 పార్లమెంట్ స్థానాలు ఉండగా ఇప్పటి వరకు బీఆర్ఎస్ 13 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించింది. మిగిలిన నాలుగు స్థానాలకు కూడా త్వరలోనే అభ్యర్థులను ఖరారు చేసే అవకాశం ఉంది. ఇందులో కీలకమైన నల్గొండ, భువనగిరి ఎంపీ స్థానాలు ఉన్నాయి. ఈ రెండు స్థానాల నుంచి పలువురు నేతలు టికెట్లు ఆశిస్తున్నట్లు సమాచారం.

### బీఆర్ఎస్ కు మరో షాక్..
## దీపాదాస్ మున్షీతో మేయర్ విజయలక్ష్మి భేటీ

**హైదరాబాద్ బీఆర్ఎస్ నేతలపై కాంగ్రెస్ ఆపరేషన్ ఆకర్ష్**

**ఇప్పటికే కాంగ్రెస్ లో చేరిన దానం నాగేందర్**

**ఇటీవలే రేవంత్ రెడ్డిని కలిసిన విజయలక్ష్మి**



గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని బీఆర్ఎస్ కీలక నేతలపై కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి స్థాయిలో దృష్టి సారిస్తోంది. ఇప్పటికే బీఆర్ఎస్ ఎమ్మెల్యే దానం నాగేందర్ తో పాటు పలువురు నేతలు కాంగ్రెస్ గూటికి చేరారు. మరికొందరు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు కూడా పార్టీ మారబోతున్నారనే వార్త పొలిటికల్ సర్కిల్ లో వైరల్ అవుతోంది. తాజాగా... నగర మేయర్, బీఆర్ఎస్ పార్టీ కీలక నేత కె.కేశవరావు కుమార్తె గద్వాల్ విజయలక్ష్మి కాంగ్రెస్ లో చేరబోతున్నట్టు పెద్ద ఎత్తున ప్రచారం జరుగుతోంది. కొన్ని రోజుల క్రితమే సీఎం రేవంత్ ను విజయలక్ష్మి కలిశారు. ఈ క్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జ్ దీపాదాస్ మున్షీతో కాసేపటి క్రితం విజయలక్ష్మి భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఖైరతాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ నేత రోహిణ్ రెడ్డి కూడా వీరితో పాటు ఉన్నారు. తాజా పరిణామాల నేపథ్యంలో, విజయలక్ష్మి కాంగ్రెస్ లో చేరబోతున్నారనే ప్రచారానికి మరింత బలం చేకూరినట్టయింది.



## సుప్రీంకోర్టులో కవితకు ఎదురుదెబ్బ

**కవిత బెయిల్ పిటిషన్ ను విచారించిన సుప్రీం ధర్మాసనం**

**బెయిల్ కోసం నేరుగా సర్వోన్నత నాయస్థానాన్ని ఆశ్రయించడాన్ని అంగీకరించబోమన్న సుప్రీం**

ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసులో నిందితురాలిగా ఉన్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు సుప్రీంకోర్టులో నిరాశ ఎదురయింది. తనపై క్రిమినల్ ప్రొసీడింగ్స్ ను క్వాష్ చేయాలని, బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ కవిత దాఖలు చేసిన పిటిషన్ ను విచారించిన సుప్రీంకోర్టు ధర్మాసనం... ఆమెకు బెయిల్ మంజూరు చేయడానికి నిరాకరించింది. పిటిషనర్ ఎవరైనా సరే తాము ఏకరీతి విధానాన్ని అనుసరిస్తామని ఈ సందర్భంగా ధర్మాసనం వ్యాఖ్యానించింది. బెయిల్ కోసం నేరుగా సుప్రీంకోర్టును ఆశ్రయించడాన్ని తాము అంగీకరించబోమని తెలిపింది. బెయిల్ కోసం ట్రయల్ కోర్టుకే వెళ్లాలని సూచించింది. ఎవరైనా సరే బెయిల్ కోసం తొలుత కింది కోర్టుకే వెళ్లాలని స్పష్టం చేసింది. తన అరెస్ట్ చట్ట విరుద్ధమంటూ రాజ్యాంగ ఉల్లంఘనలకు సంబంధించి కవిత లేవనెత్తిన అంశాలను... గతంలో విజయ్ మదన్ లాల్ కేసుకు ధర్మాసనం జత చేసింది. కేవలం రాజ్యాంగ ఉల్లంఘనలకు సంబంధించిన అంశాలపై మాత్రమే విచారణ జరుపుతామని తెలిపింది.

### విశాఖ డ్రగ్స్ వ్యవహారం... పురందేశ్వరి కొడుకు, వియ్యంకుడికి
## ఆ కంపెనీతో సంబంధాలున్నాయి: సజ్జల



విశాఖలో సీబీఐ సీజ్ చేసిన 25 వేల కిలోల డ్రగ్స్ కంటైనర్ వ్యవహారం రాజకీయ రంగు పులుముకుంది. ఈ అంశం టీడీపీ, వైసీపీ మధ్య తీవ్రస్థాయిలో మాటల యుద్ధానికి కారణమైంది. విశాఖ పోర్టులో భారీ మొత్తంలో డ్రగ్స్ పట్టివేత విస్మయం కలిగిస్తోందని, ఈ విషయంలో రాష్ట్ర పోలీసులు, పోర్టు సిబ్బంది సహకరించకపోవడంతో చూస్తుంటే దీని వెనుక అధికార పక్షం ఉన్నట్టుగా కనిపిస్తోందని టీడీపీ అధినేత చంద్రబాబు అనుమానం వ్యక్తం చేశారు. ఎన్నికల కోసం వైసీపీ హైకమాండ్ డ్రగ్స్ తెప్పించనట్టుగా ఉందని ఆరోపించారు. అయితే, చంద్రబాబు వ్యాఖ్యలను ఏపీ ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి ఖండించారు. చంద్రబాబుకు మతి ఉండే మాట్లాడుతున్నారా? అని ప్రశ్నించారు. టీడీపీ నేతలు కావాలనే వైసీపీపై ఆరోపణలు చేస్తున్నారని... డ్రగ్స్ వ్యవహారం వెనుక టీడీపీ, బీజేపీ నేతలు ఉన్నారన్న సందేహం కలుగుతోందని అన్నారు. పురందేశ్వరి బంధువులకు ఆ కంపెనీతో సంబంధాలు ఉన్నాయని, పురందేశ్వరి కొడుకు ఆ కంపెనీలో భాగస్వామిగా ఉన్నారని వెల్లడించారు. పురందేశ్వరి వియ్యంకుడు కూడా అదే కంపెనీలో భాగస్వామి అని తెలిపారు. వారు ప్రమోట్ చేసిన కంపెనీ నుంచి ఆ తర్వాత విడిపోయారని సజ్జల వివరించారు. టీడీపీ నేతలు అరిచే అరుపులు వింటుంటే, ఈ వ్యవహారం వెనుక ఉన్నది వీళ్లేనేమో అనిపిస్తోందని అనుమానం వ్యక్తం చేశారు. టీడీపీ నేతలు తమపై ఉద్దేశపూర్వకంగానే ఆరోపణలు చేస్తున్నారని సజ్జల స్పష్టం చేశారు. ఎప్పుడో బ్రెజిల్ అధ్యక్షుడు గెలిస్తే విజయసాయిరెడ్డి ట్వీట్ చేశాడని, దాన్ని పట్టుకువచ్చి ఈ డ్రగ్స్ వ్యవహారానికి అంటగడుడుతున్నారని మండిపడ్డారు. థర్డ్ గ్రేడ్ కంటే హీనమైన వ్యక్తి నారా లోకేశ్ అని, బజారు స్థాయికి దిగజారిన వ్యక్తి చంద్రబాబు అని ఘాటు విమర్శలు చేశారు.



### మరోసారి ఆర్కే మాటలు నమ్మి మోసపోవద్దు: నారా లోకేశ్

టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ నేడు మంగళగిరి రూరల్ మండలం బేతపూడి, నవులూరు, తాడేపల్లి డోలాస్ నగర్ లలో ఎన్నికల ప్రచారం లో భాగంగా నిర్వహించిన రచ్చబండ సభల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ, మరోమారు ఆర్కే మాటలు నమ్మి మోసపోవద్దని మంగళగిరి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఇక్కడ రెండుసార్లు ఆళ్ల రామకృష్ణారెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించారు... మీ జీవితంలో ఏమైనా మార్పు వచ్చిందా?అని ప్రశ్నించారు. "రెండు నెలల క్రితం ఆర్కే వైసీపీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటిస్తూ... జగన్ మంగళగిరి నియోజకవర్గానికి ఇచ్చిన ఏ హామీ నిలబెట్టుకోలేదని, అందుకే పార్టీ మారుతున్నాని చెప్పారు. కొండ, కాలువ పోరంబోకు, రైల్వే, అటవీ, దేవాదాయ భూముల్లో దశాబ్దాలుగా నివాసం ఉంటున్న వారికి పట్టాలిస్తానని అన్నారు. చేనేతలను ఆదుకుంటానని, మంగళగిరికి ప్రతి ఏడాది 2వేల కోట్ల ప్రత్యేక నిధులు తీసుకువచ్చి అభివృద్ధి చేస్తానన్నారు. ఈ హామీలన్నీ ఏమయ్యాయి? ప్రత్యేక నిధులు, ఇళ్ల పట్టాలు ఏమయ్యాయి? ప్యాకేజి కుదిరాక మళ్లీ వైసీపీలో చేరి జగనంతటోడు లేడంటున్నారు. అందుకే ఆయనకు కరకట్ట కమలహాసన్ అని పేరుపెట్టా. అమరావతే రాజధానిగా ఉంటుందని చెప్పి, ఎన్నికల్లో గెలిచాక మూడు రాజధానులకు మొదట ఓటేసింది ఆర్కేనే. ఆయన మాటలు నమ్మి మంగళగిరి ప్రజలు మరోసారి మోసపోవద్దు" అనిలోకేశ్ స్పష్టం చేశారు.

# సేల్స్ ఫోర్స్ ఐటీ కంపెనీ వారి సిఎస్ఆర్ ఫండ్స్

# రూ.1కోటి 50 లక్షల రూపాయల అంచనా వ్యయంతో కుంట చెరువు సుందరీకరణ పనులు

**చందానగర్ డివిజన్ పరిధిలోని దీప్తి శ్రీ నగర్ కాలనీలో గల రేగుల కుంట చెరువు**

**సుందరికరణలో భాగంగా సేల్స్ ఫోర్స్ ఐటీ కంపెనీ వారి సిఎస్ఆర్ ఫండ్స్ ద్వారా స్వచ్ఛందంగా**

**రూ.1 కోటి 50 లక్షల రూపాయల అంచనావ్యయం తో చేపడుతున్న**

**సుందరికరణ పనులను మరియు అభివృద్ధి పనులను పరిశీలించి పలు సూచనలు,**

**సలహాలు ఇచ్చిన ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ**



శేరిలింగంపల్లి దీప్తి శ్రీ నగర్ మార్చ్ 22 జనసముద్రం న్యూస్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ రేగుల కుంట చెరువు కు దశ దిశ మారినది అని, ఎన్నో ఏండ్ల సమస్య నేటి తో తిరునని, శాశ్వత పరిష్కారం దిశగా చెరువును అభివృద్ధి చేపట్టడం జరిగినది అని, మురికి కూపంలాంటి చెరువు స్వచ్ఛమైన మంచి నీరు లాంటి చేరువుగా తీర్చిదిద్దాడమే ధ్యేయం అని ఎమ్మెల్యే గాంధీ పేర్కొన్నారు. సేల్స్ ఫోర్స్ ఐటీ కంపెనీ వారి సిఎస్ఆర్ ఫండ్స్ ద్వారా సుందరికరణ చేపట్టుటకు ముందుకు రావడం చాలా అభినదించదగ్గ విషయం అని, సమాజ హితం ,సమాజ సేవ చేయడం కోసం ముందుకు రావడం చాలా గర్వించదగ్గ విషయ అని, సాఫ్ట్ వెర్ సంస్థ ప్రతినిధులను ప్రత్యేకంగా అభినదిస్తున్నాను అని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు. చెరువు సుందరికరణ, సంరక్షణ,అభివృద్ధి పనులు త్వరితగతిన చేపట్టాలని, పనులలో వేగం పెంచాలని, అదేవిధంగా చెరువు సుందరికరణ లో భాగంగా చెరువు కట్ట పటిష్ఠం పరిచేలా పునరుద్ధరణ చేపడుతున్నామని , మురుగు నీరు చెరువు లో కలవకుండా ప్రత్యేకంగా చెరువు చుట్టూ నిర్మించే మురుగు నీటి కాల్వ (యు జి డి) నిర్మాణం మరియు అలుగు మరమ్మత్తులు, చెరువు కట్ట బలోపేతం ,పునరుద్దరణ పనులు, వాకింగ్ ట్రాక్ వంటి పనులు చేపడుతున్నామని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు. చెరువు సంరక్షణ లో భాగంగా చెరువు చుట్టూ ఫెన్సిగ్ (కంచె) నిర్మాణం మరియు చెరువు యొక్క అలుగు నిర్మాణము మరియు చెరువు సుందరికరణ పనులు చేపడుతున్నాం అని ,చెరువు సుందరికరణ మరియు అభివృద్ధి పనులు నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని, నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడకూడదని, త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో కి తీసుకురావాలని అధికారులకు తెలియచేశారు అదేవిధంగా ప్రణాళిక తో పనులు చేపట్టాలని ఎమ్మెల్యే గాంధీ పేర్కొన్నారు .అదేవిధంగా చెరువులను సంరక్షణిచడమే ధ్యేయంగా పనిచేస్తున్నాం అని , అదేవిధంగా మెడికుంట చెరువును సుందరవనం గా ,శోభితవర్ణం గా తీర్చిదిద్దుతామని, అదేవిదంగా చెరువు ల చుట్టూ వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేసి చెరువు ల ను సంరక్షిస్తామని ఎమ్మెల్యే గాంధీ పేర్కొన్నారు .చెరువుల వాకింగ్ ట్రాక్ నిర్మాణం గూర్చి అధికారులకు పలు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగినది .త్వరిత గతిన వాకింగ్ ట్రాక్ పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు. చెరువు అపరిశుభ్రం వలన పేరుకుపోయిన గుర్రపు డెక్క వలన దోమల పెరగడం వలన స్థానికులకు ఏర్పడుతున్న ఇబ్బందులను ,అనారోగ్యాలకు గురవడం స్థానికులు పలుమార్లు ఎమ్మెల్యే కి పిర్యాదు చేయడం వలన దీనికి స్పందించిన ఎమ్మెల్యే స్థానికులు పడుతున్న ఇబ్బందులను తొలగించడానికి చెరువును దత్తత తీసుకొని సొంత నిధులతో చెరువును శుభ్రపరిచి సుందరీకరణ చేసిన సంగతి విదితమే .అదేవిధంగా ప్రజలకు చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందిస్తామని చెప్పడం జరిగినది,తామర పువ్వులను పెంచి కలుషితం కాకుండా చెరువును సుందరీకరిస్తామని గాంధీ చెప్పటం జరిగినది .చెరువులను సుందరీకరించి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని ,చెరువులు కలుషితం కాకుండా మరియు కబ్జాలకు గురికాకుండా చెరువులను పూర్తి స్థాయి లో సంరక్షిస్తామని,చెరువు చుట్టూ పెన్సింగ్ ఏర్పాటు చేసి వాకింగ్ ట్రాక్ ను ఏర్పాటు చేసి ,ప్రజలకు చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందిస్తామని,అలాగే నియోజకవర్గం లోని అన్ని చెరువులను పూర్తి స్థాయిలో సుందరీకరిస్తామని ఎమ్మెల్యే చెప్పటం జరిగినది చెరువుల పరిరక్షణకు పూర్తి స్థాయిలో చర్యలు తీసుకుంటామని మిషన్ కాకతీయ ద్వారా చెరువులను పునరుద్ధరిస్తామని ఎమ్మెల్యే గాంధీ చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో సేల్స్ ఫోర్స్ ఐటీ కంపెని ప్రతినిధులు చైతన్య తాళ్ళూరి, రాము, మాదాపూర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు రాజశేఖర్, అవినాష్ ,కాశినాథ్ యాదవ్ మరియు సీతారామయ్య తదితరులు పాల్గొన్నారు.



## రేణుక ఎల్లమ్మ దేవత నాగ పున ప్రతిష్ట మహోత్సవం కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ

శేరిలింగంపల్లి ఆదర్శ్ నగర్ మార్చ్ 22 జనసముద్రం న్యూస్శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని ఆదర్శ్ నగర్ కాలనీ లో గల రేణుక ఎల్లమ్మ దేవత సహిత నాగ పున:ప్రతిష్ట మహోత్సవం కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు రామస్వామి యాదవ్,లక్ష్మీనారాయణ గౌడ్, రాజేశ్వరమ్మ,మాదాపూర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు మిరియాల రాఘవరావు,రమణమూర్తి , కరుణాకర్ గౌడ్,మల్లారెడ్డి,పద్మారావు, లక్ష్మీనారాయణ రెడ్డి, శ్రీనివాసరావు,శ్రీనివాస్ గౌడ్,కాశీనాథ్ యాదవ్ ,మరియు బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## తుల్జా భవాని అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలో పాల్గొన్న జెరిపేటి జైపాల్

శేరిలింగంపల్లి మార్చ్ 22 జనసముద్రం న్యూస్తరానగర్ తుల్జా భవాని అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ఎంబీసీ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ జెరిపేటి జైపాల్ మరియు జెరిపేటి రాంచంధర్ రాజు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ వర్కింగ్ ప్రెసిడెంట్ సూర్యా రాథోడ్,సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాజేందర్,పోచయ్య,శ్రీనివాస్ రెడ్డి, పాండు, జనార్దన్ గౌడ్, నరసింహ గౌడ్, హరి, వెంకట్ రెడ్డి, సంతోష్, స్వామి, నిఖిల్, రూబిన్ తదితరులు పాల్గొన్నారు.



## బండి సంజయ్ బడి తేలేదు గుడి తేలేదు ప్రజలు ఆశీర్వదిస్తే అభివృద్ధి చేసి చూపిస్తా

### మాజీ పార్లమెంటు సభ్యులు వినోద్ కుమార్

ఎల్కతుర్తి మార్చి 22 జన సముద్రం (న్యూస్,)ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాజీ పార్లమెంట్ సభ్యులు వినోద్ కుమార్ మాట్లాడుతూ బండి సంజయ్ ఒక్క గుడి తేలేదు ఒక్క నవోదయ బడి సాధించలేదు కేంద్రంలో ఉన్న బిజెపి అధికారంలో ఉన్నప్పటికీ ఈ ఐదు సంవత్సరాలలో బండి సంజయ్ ఎన్ని నిధులు తెచ్చారో తెలుపాలని కోరారు కరీంనగర్లో ట్రైబల్ ఐటీ కోసం 50 ఎకరాల స్థలం కేటాయించిన కూడా కర్ణాటక ఇతర రాష్ట్రాలకు తరలించారు ప్రజలు ఆశీర్వదిస్తే పార్లమెంటుకు పంపిస్తే అభివృద్ధి చేస్తానని తెలిపారు ఇప్పుడు ఏం అభివృద్ధి చేశాడని ప్రజల వద్దకెల్లి ఓట్లు అడుగుతున్నారని దుయ్యబట్టారు. తాను ఎంపీగా ఉన్న సమయంలో కరీంనగర్ చుట్టుపక్కల నాలుగు జాతీయ రహదారుల కోసం గళమెత్తానని, హైదరాబాద్ నుంచి రామగుండం వరకు ఉన్న జాతీయ రహదారిని ఎక్స్ ప్రెస్ వే గా మార్చాలని మాట్లాడటం జరిగిందన్నారు. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలు అభివృద్ధి కోసం ప్రజల సమస్యలపై ప్రశ్నించే తనను పార్లమెంట్ కి పంపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఓడితేల సతీష్ కుమార్ టిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవి.రామకృష్ణ రావు,జడ్పీ ఛైర్మన్ సుధీర్ బాబు, ఎంపీపీ మేకల స్వప్న సుదర్శన్, బీఆర్ఎస్ ఎల్కతుర్తి మండల పార్టీ అధ్యక్షుడు పిట్టల మహేందర్, వైస్ ఎంపీపీ నగేష్, పార్టీ సీనియర్ నాయకులు, ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్ లు తదితరులు పాల్గొన్నారు.



## ఎంగేజ్మెంట్ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

దామరచర్ల మండలం.మార్చి 22.(జనసముద్రం న్యూస్):మిర్యాలగూడ పట్టణంలోని ప్రముఖ ఫంక్షన్ హాల్ లో నల్గొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కేతావత్ శంకర్ నాయక్ వారి మేనకోడలు ఎంగేజ్మెంట్ కార్యక్రమం జరిగినది,ఎంగేజ్మెంట్ కార్యక్రమంలో దామరచర్ల మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపి నూతన వధూవరులను ఆశీర్వదించారు,ఈ కార్యక్రమంలో దామరచర్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాజుల శ్రీనివాస్,కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పగిడి జీడయ్యా యాదవ్,కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా నాయకులు కొమ్ము దాసు,ఘని షాహిద్,సందాల శంభయ్య,కుంచ శ్రీనివాస్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# డైయిరీ సైన్స్ తో అపార అవకాశాలు

**జంతుశాస్త్ర విభాగధిపతి డాక్టర్ చంద్ర శేఖర్**

**డైయిరీ రంగంలో స్వయం ఉపాధికి పెద్దపీట**







జనసముద్రంన్యూస్:లక్షెట్టిపేట్:మార్చి 22: డైయిరీ సైన్స్ తో అపార అవకాశాలు ఉంటాయని, క్షేత్ర పరిశీలనతోనే విద్యార్థులకు ప్రత్యక్ష అనుభవం కలుగుతుందని ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాల జంతు శాస్త విభాగధిపతి డాక్టర్ పత్తి చంద్ర శేఖర్ అన్నారు. శు క్రవారం పట్టణంలోని స్థానిక విజయ పాల కేంద్రాన్ని ఫీల్డ్ విజిట్ లో భాగంగా విద్యార్థులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా డాక్టర్ పత్తి చంద్రశేఖర్ మాట్లాడుతూ.... డైయిరీ సైన్స్ సబ్జెక్టు అత్యధిక ఆదరణ పొందుతూ, దేశ ప్రజల పాల సంబంధిత అవసరాలను తీర్చే గొప్ప శాస్త్రంగా మారిందన్నారు. గ్రామాల నుంచి పాల సేకరణ, వాటి శుద్ధికరణ, నిల్వ పద్ధతులు, రవాణాకు సంబంధించిన పలు అంశాలపై విద్యార్థులకు పాల కేంద్రంలో సంబంధిత సిబ్బంది సహకారంతో వివరాలు అడిగి తెలుసుకున్నట్లు తెలిపారు. పాల కేంద్రంలో యంత్రాలు, వాటి పనితీరు, నిర్వహణ గురించి విద్యార్థులకు ప్రత్యక్షంగా అవగాహన కల్పించామన్నారు. డైయిరీ ఉత్పత్తులు మన నిత్య జీవితంలో ఒక భాగంగా మారినట్లు తెలిపారు. డైయిరీ పరిశ్రమ స్థాపన, నిర్వహణ, లాభ నష్టాలు విద్యార్థులకు వివరించామన్నారు. పాడి రైతుల సంక్షేమానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న సబ్సిడీ సంక్షేమ పథకాల గురించి కూడా అవగాహన కల్పించినట్లు ఆయన వెల్లడించారు. తమ కళాశాలలో గత ఐదేళ్లుగా డైయిరీ సైన్స్ కోర్స్ అందుబాటులో ఉందని, ఇప్పటికే చాలా మంది విద్యార్థులకు పలు డైయిరీ ఫామ్ లలో ఉద్యోగాలు సైతం వచ్చినట్లు పేర్కొన్నారు. అంతకుముందు డైయిరీ సైన్స్ అధ్యాపకురాలు అరుణ మాట్లాడుతూ...డైయిరీ సైన్స్ అనేది విస్తృతమైనదని, ఎన్నో రకాల అవకాశాలు డైయిరీ సైన్స్ లో అందుబాటులో ఉన్నాయన్నారు. కేవలం ఉద్యోగాలే కాకుండా డైయిరీ పరిశ్రమ ద్వారా స్వయం ఉపాధి పొందవచ్చని ఆమె తెలిపారు. ఆధునిక పోటీ ప్రపంచంలో కార్పొరేట్ సంస్థలు అనేక ఫ్రాంచైసీ లతో డైరీ రంగంలో యువతకు ఉద్యోగ, ఉపాధిని కల్పిస్తున్నాయని వివరించారు. సుమారు 20 మంది విద్యార్థులు విజయ పాల కేంద్రంలో ఫీల్డ్ విజిట్ ద్వారా పలు అంశాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో విజయ డైయిరీ మేనేజర్ సతీష్, జంతు శాస్త్ర అధ్యాపకులు బోనగిరి కుమారస్వామి, విద్యార్థులు పాల్గొన్నారు.



## ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయండి

### మాజీ ఎంపీపీ పుట్ట రాంరెడ్డి

వెల్దండ,మార్చ్,23(జనసముద్రం న్యూస్) కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన రైతు రుణమాఫీ, గృహలక్ష్మి గృహజ్యోతి తదితర కార్యక్రమాలను అమలు చేయాలని బీఆర్ఎస్ నాయకులు, మాజీ ఎంపీపీ పుట్ట రాంరెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఆయన స్థానిక నేతలతో కలిసి పత్రికా విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏర్పాటు చేసిన వెంటనే బ్యాంకు దగ్గరికి వెళ్లి రూ 2 లక్షల రుణమాఫీ డబ్బులను తీసుకోవాలని, కరెంటు బిల్లు చెల్లించవద్దని తదితర విషయాలను ఎన్నికల ప్రచారంలో పదేపదే చెప్పి ఓట్లు దండుకున్నారని ఎన్నికలలో గెలుపొందాక వాటి ని పట్టించుకునే పాపాన పోలేదని విమర్శించారు. అదేవిధంగా అప్పటి తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ అమలు చేసిన రైతుబంధు పథకాన్ని తూట్లు పొడిచాడని,ఇందిరమ్మ రాజ్యం అంటే రైతులను నట్టేట ముంచడమేనా అని ప్రశ్నించారు. బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ హయాం లోని తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో ముందుకు కొనసాగించాడని రేవంత్ రెడ్డి పదవిని చేపట్టాక కనీసం ఇచ్చిన నెరవేర్చలేక పోయాడని పేర్కొన్నారు. ఈ సమావేశంలో మాజీ వైస్ ఎంపీపీ "(అనిల్ కుమార్),సింగిల్ విండో డైరెక్టర్ ముక్తాల శేఖర్ ముదిరాజ్,మాజీ ఉపసర్పంచ్ నర్సింహ్మా ముదిరాజ్, ఈడుదులపల్లి శ్రీనివాస్, జంగయ్య, బైరాపూర్ వెంకటయ్య పాల్గొన్నారు.



## మోడీ ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలు మానుకోవాలి

ఎల్కతుర్తి మార్చి 22 జన సముద్రం (న్యూస్,) హనుమకొండ జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గం ఎల్కతుర్తి మండల కేంద్రంలో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు మండల కేంద్రంలో నిరసన కార్యక్రమం చేపట్టిన యూత్ కాంగ్రెస్ నాయకులు అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు హింగే శ్రీకాంత్ మాట్లాడుతూ.. బిజెపి మోడీ ప్రభుత్వము కాంగ్రెస్ పార్టీపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుందని ఆ కక్ష సాధింపులో భాగంగా కాంగ్రెస్ పార్టీకి సంబంధించినటువంటి బ్యాంక్ అకౌంట్లను కక్షపూరితంగా క్లోజ్ చేయించడం జరిగిందని. త్వరలో జరగబోయేటువంటి పార్లమెంట్ ఎన్నికల్లో 2024 సంవత్సరంలో భారతదేశానికి రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అయ్యే అవకాశాలు ఎక్కువ ఉన్నాయని తన వ్యక్తిగత సర్వేలో తేలినప్పటికీ ఆ సర్వే రిపోర్ట్ లను మనసులో పెట్టుకొని తను ఏడ ఓడిపోతానని భయంతో ఏదో విధంగా కాంగ్రెస్ పార్టీని ఇబ్బందుల పాలు చేసి పార్లమెంట్ ఎన్నికల్లో గెలుద్దాం అనుకున్నా నరేంద్ర మోడీ వారి ప్రభుత్వం ని కూల్చివేసే రోజులు దగ్గరలో ఉన్నాయని ఈ సందర్భంగా తెలియజేశారు ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు అంబాల శ్రీకాంత్ ఎర్రోళ్ల చైతన్య కుమార్ యూత్ కాంగ్రెస్ హుస్నాబాద్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు మంద సుమన్ గౌడ్ అంబాల జగన్ సిద్దు గొడిశాల ప్రదీప్ ప్రణవ్ బొంకూరి క్రాంతి కుమార్ ఈర భీమ్రాజ్ కార్తీక్ యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు..





## ఎండిన పంటపొలాలను పరిశీలించి రైతులను పరామర్శించిన మాజీ మంత్రి

యాదాద్రి భువనగిరి జిల్లా మార్చి.22,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి: జనసముద్రం న్యూస్ భూదాన్ పోచంపల్లి మండలం అంతమ్మ గూడెం మరియు దోతిగుడెం గ్రామంలో పొలాలలో నీళ్లు లేక ఎండిపోయిన సందర్భంగా రైతులను పరామర్శించిన మాజీ మంత్రివర్యులు సూర్యాపేట శాసనసభ సభ్యులు గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి,జిల్లా ప్రజా పరిషత్ చైర్మెన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యేలు రవీంద్ర కుమార్ నాయక్,బూడిద బిక్షమయ్య గౌడ్,బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి,కొలుపుల అమరేందర్, జెడ్పీటీసీ కోట పుష్పలత మల్లారెడ్డి, భూదాన్ పోచంపల్లి ఎంపిపి మాడుగుల ప్రభాకర్ రెడ్డి,వైస్ ఎంపిపి పాక వెంకటేష్,పిఎసిఎస్ చైర్మెన్ భూపాల్ రెడ్డి,బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పాటి సుధాకర్ రెడ్డి,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మహిపాల్ రెడ్డి,సుధాకర్ రెడ్డి,దోతిగూడెం మాజీ సర్పంచ్ రామ్ రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ గ్రామ నాయకులు పాల్గొన్నారు



## పండితాపురం లో జాతర కార్యక్రమం నేటితో ముగింపు

### ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న

### డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ బోడెపుడి విఠల్ రావు

కామేపల్లి మండలం జనసముద్రం మార్చి 22 పండితాపురంలో ఈనెల 19 నుండి 22 వరకు జరిగిన శ్రీ పార్వతి సమేత రామలింగేశ్వర కళ్యాణం ఉత్సవాలు మరియు జాతర కార్యక్రమం పూర్ణాహుతి కార్యక్రమంతో ముగిసింది. డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, జిల్లా కాంగ్రెస్ నాయకులు సీనియర్ న్యాయవాది బోడెపూడి విఠల్ రావు నేతృత్వంలో కొమ్మినేపల్లి కొండాయిగూడెం, పండితాపురం భక్త బృందం సహకారంతో ఉత్సవ కార్యక్రమాలు ఘనంగా ముగిశాయి. మొదటిరోజు తోరణాలంకరణ దేవుని పెండ్లి కుమారుని చేయుట విశ్వక్సేన పూజ, రెండవ రోజు అర్ధరాత్రి 12 గంటలకు స్వామివారి కల్యాణం, మూడవరోజు గ్రామంలో భారీ ఎత్తున దేవుని ఊరేగింపు కార్యక్రమం, నాలుగవ రోజు వేదమంత్రాలు మధ్య అగ్నిదేవుని ఆవాహన చేసి, మహా పూర్ణాహుతి కార్యక్రమం చేసి, ఉత్సవాలు ముగిసినట్లుగా ప్రకటించడం జరిగింది. తదనంతరం వసంత పంచమి వేడుకలుగా భక్తజనాలు రంగులు చల్లుకుని పులకించిపోయారు. ఈ నాలుగు రోజులపాటు ఎంతో క్రమశిక్షణతో కళ్యాణోత్సవము మరియు జాతర కార్యక్రమాలను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరిని మల్లి బాబు యాదవ్ అభినందించారు. ఈ కార్యక్రమంలో వేద పండితులతో పాటు మాజీ సర్పంచ్ బానోతు నరసింహ నాయక్, మేకల మల్లికార్జునరావు, మేకపోతుల మహేష్,భూక్యా నాగేంద్రబాబు, పాటిబండ్ల ప్రసాద్, మేకల లక్ష్మీనారాయణ తొండల ముత్తయ్య జలగం శ్రీను జక్కంపూడి వెంకటేశ్వర్లు తోటకూర భద్రయ్య, జన్నారపు లింగయ్య, బండి లక్ష్మీ నర్సు, బండి ఎల్లయ్య బద్దల శేఖర్ దేరంగుల తిరుపయ్య, బత్తుల రాంబాబు, తదితరులు పాల్గొన్నారు



## సమాజంలో వైద్యవృత్తి చాలా గొప్పది

### వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజ నరసింహ

జనసముద్రం న్యూస్, మహేశ్వరం ప్రతినిధి: సమాజంలో అన్నీ వృత్తులు వైద్య వృత్తికి చాల గొప్పతనం ఉందని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజ నర్సింహ అన్నారు. శుక్రవారం తుక్కుగూడ మున్సిపాలిటీలో కొండేటి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ను వారు ప్రారంబించారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతు అన్ని వృత్తుల కంటే వైద్య వృత్తి చాలా గొప్ప వృత్తి అన్నారు.వైద్యుల మానవనీయ కోణంలో ప్రజలకు సేవ చేయాలన్నారు.ప్రతి ఒక్కరి ఆరోగ్య సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండాలన్నదే కాంగ్రెస్ పార్టీ లక్ష్యంమన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో ప్రతి పేదవాడికి ఆరోగ్యశ్రీ కార్డు,108,104 ను ప్రవేశపెట్టామన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ చైర్ పర్సన్ తీగల అనితా హరినాథ్ రెడ్డి ,మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి ,మాజీ మంత్రులు జానారెడ్డి ,మోత్కుపల్లి నర్సింహులు, మాజీ శాసన సభ్యులు కె.స్. రత్నం,వేముల వీరేశం ,జయవీర్ రెడ్డి, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏనుగు జంగారెడ్డి, సత్యనారాయణ, పాండు రంగారెడ్డి, చంద్ర శేఖర్ రెడ్డి, చిన్నా రెడ్డి, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## అంగన్వాడి కేంద్రంలో పోషకపక్షం అవగాహన కార్యక్రమం ఏర్పాటు

దామరచర్ల మండలం.మార్చి 22.(జనసముద్రం న్యూస్):దామరచర్ల మండల కేంద్రంలో పోషణ పక్షం కార్యక్రమంలో భాగంగా ఐ.సి.డి.స్ సెక్టార్ పరిధి లో శుక్రవారం అంగన్వాడి సూపర్వైజర్ ఆర్ వాణి ఆధ్వర్యంలో దామరచర్ల సెక్టార్ పరిధిలో షెడ్యూల్ ను అనుసరించి వారు మాట్లాడుతూ చిరుధాన్యాలు సంపూర్ణ ఆరోగ్యనికి ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు.స్థానికము గా లభించే చిరు ధాన్యాలలో ఐరన్ ఫైబర్ పోషకాలు ఎక్కువ కలిగి ఉంటాయని అవగాహన కల్పించారు.రాగులు జొన్నలు సజ్జలు పెసలు కరివేపాకు ఆకుకూరలు తినాలని అన్నారు.చంటి పిల్లల పోషణ పద్ధతులు పుట్టిన వెంటనే గంటలోపు ముర్రుపాలు పట్టాలని,ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలు,ఆరు నెలలు దాటిన తర్వాత అనుబంధ ఆహారం,మొదలవునైవి పెట్టాలని,రెండు సంవత్సరాల పిల్లల వరకు తల్లిపాలు కొనసాగించాలని అవగాహన కల్పించారు.చిరుధాన్యాల ప్రాముఖ్యత తల్లులకు అవగాహన కార్యక్రమాన్ని సూపర్ వైజర్ ఆర్ వాణి,వివరించారు.ఇట్టి కార్యక్రమానికి అంగన్వాడీ టీచర్స్,రషీద,తారా,జయమ్మ, సంధ్యాకల్పన,మరియు గర్భిణీ బాలింతలు,కిషోర బాలికల తల్లులు,పిల్లలు,తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరా అంతరాయం

కామేపల్లి మండలం జనసముద్రం మార్చి 22 తేది.23.03.2024 నాడు కామేపల్లి మండల పరిధిలోని ముచ్చెర్ల 33/11 KVఉపకేంద్రం పరిధిలోని 11 KV మద్దులపల్లి ఫీడర్ లోని(మద్దులపల్లి, లాల్యతండా, కెప్టెన్ బంజార గ్రామాలలో రేపు ఉదయం 7గంటల నుంచి 11:00 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుంది. కావున గృహ వినియోగాలు మరియు వ్యవసాయ వినియోగదారులు సహకరించగలరని కోరుచున్నాము, రేపు చెట్ల కొమ్మలు తొలగింపు కార్యక్రమం, లైన్ల మరమ్మత్తులు ఉన్నందున విద్యుత్ సరఫరాలలో అంతరాయం కలుగుతుంది. కావున గృహ మరియు వ్యవసాయ వినియోదారులు సహకరించాలని కోర్చున్నాము ఇట్లు విద్యుత్ శాఖ కొత్తలింగాల



## ఎమ్మెల్యే కుంభం సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ నాయకులు

యాదాద్రి భువనగిరి జిల్లా మార్చి.22,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ భూదాన్ పోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని ముక్తాపురం నుండి 46 మంది బిఆర్ఎస్ పార్టీని వీడి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.వారికి పార్టీ కండువాలు కప్పి సాధారణంగా పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ ప్రజా పాలన కొనసాగిస్తుందని పార్టీలో చేరడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొనడం జరిగింది.





## కొత్తపుల్లారెడ్డిగూడెం లో ఘనంగా జరిగిన ప్రపంచ జల దినోత్సవ కార్యక్రమం

జనసముద్రంన్యూస్, మార్చి22, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, వెల్దుర్తి మండలం. మండలంలోని కొత్త పుల్లారెడ్డిగూడెంలో గల మండల ప్రాథమిక పాఠశాల నందు 'వాటర్ ఎయిడ్ ఇండియా' సంస్థ ఆధ్వర్యంలో ప్రపంచ జల దినోత్సవ(2024 తీమ్:శాంతి కోసం నీరు) కార్యక్రమం శుక్రవారం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమంలో బ్లాక్ కోఆర్డినేటర్ మాడెబోయిన గురు ప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ నీటిని పొదుపుగా వాడుకోవాలని, వర్షపునీటిని వృధాగా పోకుండ వినియోగించుకోవాలని, నీటి ప్రాముఖ్యత గురించి తెలిపారు. సమావేశానంతరం నీటి ప్రాముఖ్యత గురించి వ్యాసరచన పోటీలో విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. అలాగే గ్రామంలో ఇప్పటికే 7500 లీటర్ల సామర్థ్యం గల మంచి నీటి ట్యాంకుని నిర్మించామని, దాని ద్వారా 38 కుటుంబాలకు ట్యాప్ స్టాండ్ల ద్వారా ఇంటిముందుకే మంచి నీరు వస్తుందని తెలిపారు, మురుగు నీరు సమస్య రాకుండా ట్యాప్ స్టాండ్లకు అనుసంధానం గా ఇంకుడు గుంతలను ఏర్పాటు చేసినట్టు తెలిపారు. అలాగే రెండు వాన నీటి పరిరక్షణ నిర్మాణాలను నిర్మించామని, ప్రస్తుతం గ్రామం లో వాటర్ సెక్యూరిటీ బడ్జెట్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సి ఫ్ లక్ష్మణ్ రావు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## చాకలి ఐలమ్మ విగ్రహం ధ్వంసం చేసిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలి

జన సముద్రం న్యూస్ హుజురాబాద్ మార్చ్ 22బీ

హైదరాబాదు నగరంలోని మల్కాజిగిరిలో ఏర్పాటుచేసిన వీర వనిత చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని రజక సంఘం నాయకులు డిమాండ్ చేశారు.శుక్రవారం వారు మాట్లాడుతూ.... చాకలి ఐలమ్మ తెలంగాణ ప్రజల వీరత్వానికి ప్రతీక అని, నిజాం కాలంలో రజాకారుల అరాచకాత్వాలపై పోరాటం చేసిన గొప్ప మహిళ అని అన్నారు.అలాంటి వీరవనిత విగ్రహాన్ని ధ్వంసం చేయడం దారుణం అని వెంటనే ప్రభుత్వం వారిపై చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు ఈ సమావేశంలో రజక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొలిపాక సారయ్య అధికార ప్రతినిధి తంగేళ్లపల్లి జంపయ్య,మండల అద్యక్షులు సుంకరి రాజమౌళి , కొలిపాక శంకర్, రామారావు సదానందం అవునూరి కొమురయ్య, ఏం రవి, తదితరులు పాల్గొన్నారు




## భువనగిరిలో శాలివాహన చక్రవర్తికి నివాళులు

యాదాద్రి భువనగిరి జిల్లా మార్చి.22,భువనగిరి నియోజకవర్గం ప్రతినిధి:జనసముద్రం న్యూస్ భువనగిరిలో మొల్లమాంబ చౌరస్తా వద్ద శాలివాహన చక్రవర్తి జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు పట్టణ కుమ్మరి సంఘం అధ్యక్షులు తాడూరి అంజయ్య,గౌరవ అధ్యక్షులు తాడూరి చంద్రయ్య ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శాలివాహనులకు ఒక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ తాడూరి బిక్షపతి,శాలివాహనులు పాల్గొన్నారు.




## జలం పొదుపుతో ప్రకృతి అదుపు-సామాజికవేత్త డాక్టర్ పరికి పండ్ల

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ మార్చి 22 ప్రకృతి ఇచ్చిన వరాలైన నేల, గాలి, నీరును పొదుపుగా వాడినప్పుడే పర్యావరణం అదుపులో ఉంటుందని, భూగర్భ జలాలను తవ్వితోడినంత నీటిని మళ్లీ భూమి పొరల్లోకి చేర్చగల పరిజ్ఞానాన్ని సాధించినప్పుడే మనిషి ప్రకృతిని కాపాడిన వాడు అవుతాడని, ముంచుకొస్తున్న నీటి సమస్య గురించి ప్రతి ఒక్కరూ చర్చించుకోవాలని ప్రముఖ సామాజికవేత్త డాక్టర్ పరికిపండ్ల అశోక్ కోరారు. గురువారం నాడు జిల్లా కేంద్రం లోని అడ్వకేట్స్ కాలనీలో ప్రపంచ జల దినోత్సవం ను పురస్కరించుకొని ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో డాక్టర్ అశోక్ మాట్లాడుతూ ప్రపంచంలో భారీ యుద్ధాలలో చనిపోయిన వారి కంటే కలుషిత నీటి సమస్యతో చనిపోయిన వారి సంఖ్య ఎక్కువగా ఉంటూ ఏడాదికి 40 లక్షలు చేరిందని, భూమి మీద ఉన్న మూడు వంతుల నీటిలో 97% ఉప్పునీరు కాగా మూడు శాతమే మంచినీరు అని అందులో రెండు శాతం మంచినీరు రూపంలో ఉండగా, మిగతా ఒక్క శాతం నీటిలో 0.6% భూగర్భంలో ఉంటే మిగతాది నదులు సరస్సుల రూపంలో ప్రవహిస్తుందని, ప్రపంచంలో ప్రవహించే 500 పైగా నదులు కలుషితమయ్యాయని సమీప భవిష్యత్తులో 48 దేశాల్లో తీవ్రమైన నీటి కొరత ఏర్పడబోతుందని హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా నీటి కాలుష్యాన్ని అరికడుతూ, పొదుపును పాటించాలని కోరారు. అనంతరం పాల్గొన్న వారిచే నీటి పొదుపుని పాటిస్తామని ప్రమాణం చేయించారు, ఈ కార్యక్రమంలో అడ్వకేట్స్ కాలనీ అధ్యక్షులు పల్లా రామచంద్ర రెడ్డి, పూసోజు శ్రీనివాస చారి, ఎస్ .కే. పాషా, బైరి యాదమ్మ, హరీష్, భూక్య వెంగళరావు నాయక్, ఉపేంద్ర చారి, నరేష్ లతో పాటు ఆరోగ్యం మిత్ర స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి సహజ తదితరులు పాల్గొన్నారు.



## వైసీపీ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలోకి చేరికలు

జనసముద్రంన్యూస్, మార్చి 22, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, మాచర్ల.తెలుగుదేశం,జనసేన,బీజేపి పార్టీల ఉమ్మడి యంఎల్ఏ అభ్యర్థి జులకంటి బ్రహ్మానంద రెడ్డి సమక్షంలో మాచర్ల పట్టణంలోని 8వ వార్డ్ లో 86వ బూత్ ఇంచార్జ్ భాగం హనుమంతు ఆధ్వర్యంలో 42 కుటుంబాలు వైసిపి పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలోకి చేరటం జరిగింది. ఈ కార్యక్రమంలో యెనుముల కేశవరెడ్డి,మాచర్ల పట్టణ టిడిపి అధ్యక్షులు కొమెర దుర్గారావు,పల్నాడు జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు సాతులూరు కుమార్,యూనిట్ ఇంచార్జ్పిట్ల వెంకట్ దుర్గ ప్రసాద్,98వ బూత్ ఇంచార్జ్గిల్లిపోకు మరియదాస్,62వ బూత్ ఇంచార్జ్నరేష్ మరియు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అభిమాన నాయకుడు పసుపులేటికిజరిగిన ,,ఆ న్యాయానికి?

## అభిమానుల రోదన



జన సముద్రం న్యూస్ తేదీ 22అల్లూరి సీతారామరాజు జిల్లాడి ఎం కె స్వామీ జిల్లా ఇంఛార్జినామి నేటెడ్ పదవులు కట్ట పెట్టడానికి సామర్థ్యం లేని నాయకుడు కాదు పసుపులేటి బాలరాజువిజన్ ఉన్నా నాయకుకుని గుర్తించలేని విధానము,, అభిమానులకు, ఘోర అవమానం జరిగిందనిఅవేదన వ్యక్తం చేస్తున్నారు.గిరిజన ముద్దు బిడ్డా పసుపులేటి!! గిరిజన ప్రాంతంలో ఎన్నో అభివృద్ధి పనులు చేసిన మరువలేని ప్రజా నాయకుడు!!ఏమిటి ఈ ఘోరం.స్థానిక ప్రజా ప్రతినిధిల ప్రమేయం లేకుండా ఇలా జరగదు అని పసుపులేటి అబిమానులు మండి పడుతున్నారు. ఎవరో మాటలు విని అధిష్టానం నిర్ణయాలు తీసుకుంటే పార్టీలో ఉన్న కార్యకర్తలు అభిమానులు పార్టీకి దూరమయ్యే అవకాశాలు లేకపోలేదు. జగన్మోహన్ రెడ్డి అనే ఒక వ్యక్తి వలన మాత్రమే పార్టీకి కట్టుబడి ఉన్నామని పసుపులేటి అభిమానులు తెలియజేస్తున్నారు. ఒకప్పుడుఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో గిరిజన సంక్షేమ శాఖ మంత్రిగా ఉన్నప్పుడు ఖమ్మం జిల్లాకు ఇన్చార్జి మంత్రిగా కూడా ప్రాతినిధ్యం వహించిన నాయకుడు పసుపులేటి !అక్కడ ఉన్న అన్ని పార్టీల ప్రజా ప్రతినిధులతో మంచి పరిచయాలు కలిగిన వ్యక్తి అక్కడ పసుపులేటి!! బంధు వర్గం ఉన్నది. ఇది ఇలా ఉండగా,,చెన్నై అపోలో హాస్పిటల్ లో ఉద్యోగం చేస్తు,,ఎం.డి. రేడియాలజీ చదువుకున్న పసుపులేటి కుమార్తెను జడ్పీ చైర్మన్ టిక్కెట్ ఇస్తామని,,ఆశ పెట్టీ బీఫాం ఇచ్చి,, ఇచ్చి ట్లుగా వెనక్కి తీసుకున్న పరిస్థితి!ఆ విషయ ము లో అన్యాయం జరిగిందని కూడా పట్టించు కోలేదు. పార్టీ నియమ,,నిబంధనలకూ కట్టుబడి శాంతం వహిస్తూ,, ప్రతికూల పరిస్థితుల్లో కూడా పార్టీలో కొనసాగుతు,, వచ్చారు. పార్టీకి కట్టుబడి ఉన్నారు.ఇంకా!! ఎంతకాలం?మా నాయకుడు విషయ ములోపనికి రాని రాజకీయాలు చేసి అభిమానుల మనో భావాలకూ దెబ్బ తీయాలని చూస్తున్నారు స్థానిక ప్రజా ప్రతినిధులు రాజకీయాలు మానుకోండి! అనీ ప్రజల హృదయా ఆవేదన చెందుతున్నారు.ఎం. పి. గా పోటీ చేసే అవకాశం ఇస్తే మంచిదని ప్రజలుఅలోచన కలిగి ఉన్న సమయం లోప్రజల ఆశలలో నీళ్లు జల్లి న పరిస్థితిఈ విషయంలో అన్యాయం జరిగిందని చెప్పక తప్పదు. ఇప్పుడైనా జగన్మోహన్ రెడ్డి ప్రజల అభిప్రాయాలు కూడా గమనించవలసిన అవసరం ఉంది ప్రజలు ఉంటేనే ప్రజాప్రతినిధులు ప్రజలు వెంట లేకపోతే !ప్రజా ప్రతినిధులు ఎక్కడ ,,బాలరాజు అభిమానులు రోదన. అధిష్ఠానం బట్టి!! పార్టీకి కట్టుబడి ఉన్నాం స్థానిక ప్రజా ప్రతినిధుల బట్టి అయితే! కాదుఈ విషయం జగన్ మోహన్ రెడ్డి తెలుసుకోవాలని ప్రజలు పత్రికా ప్రకటన ద్వార తెలియజేస్తున్నారు.

# గుడ్లవల్లేరు మండలంలో టిడిపి జనసేన బిజెపి కూటమి పార్టీల అభ్యర్థి వెనిగండ్ల రాము పర్యటన

జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి. మార్చ్. 22.

**పురిటిపాడు, చిన్నగోన్నూరు,పేసరమిల్లి గ్రామాల్లో బాబు ష్యురిటీ**

**భవిష్యత్తుకు గ్యారెంటీ-ఇంటింటికి టిడిపి కార్యక్రమాలు నిర్వహించిన రాము**

పురిటిపాడు గ్రామ సెంటర్ వద్ద రాముకు ఘన స్వాగతం పలికిన కూటమి పార్టీల నాయకులు, ప్రజలు.ప్రజలు,కూటమి పార్టీల శ్రేణులతో కలిసి గ్రామాల్లో పర్యటించిన రాము. ఇంటింటికి తిరుగుతూ ప్రజా సమస్యలు అడిగితెలుసుకుంటూ, సూపర్ సిక్స్ మేనిఫెస్టో అంశాలను ప్రజానీకానికి వివరిస్తున్న రాము.వీధి వీధినా మహిళా సోదరీమణులు మంగళహారతులతో రాముకు స్వాగతం పలుకగా, పూలమాలలు వేస్తూ తమ అభిమానాన్ని చాటుకుంటున్న గ్రామస్తులు. వివిధ వర్గాల ప్రజానీకంతో మమేకమవుతూ, ఆత్మీయ పలకరింపుల మధ్య సాగుతున్న రాము పర్యటన.

### వెనిగండ్ల రాము పాయింట్స్

గుడివాడ ప్రజల హృదయాలను గెలుచుకోవడం తన పూర్వ జన్మ సుకృతం.మన ప్రాంతానికి మేలు చేద్దామన్న సదాశయంతో మీ ముందుకు వచ్చిన నన్ను, ఆశీర్వదించాలని నియోజకవర్గ ప్రజానీకానికి శిరస్సు వంచి విజ్ఞప్తి చేస్తున్న. అయిదేళ్ల వైకాపా పాలనపై ప్రజలు విరక్తి చెందారు.తెదేపా, జనసేన, భాజపా కూటమితోనే రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం సాధ్యమని ప్రజలు గుర్తిస్తున్నారన్నారు.వైకాపా పాలనలో ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడ్డారు.రానున్న రోజుల్లో ఉమ్మడి పార్టీల పాలన ప్రజలకు మంచి భవిష్యత్తును ఇస్తుంది. చేతకాని వైసిపి పాలనతో పోలవరం ప్రాజెక్టు, అమరావతి రాజధానులను నిర్వీర్యం చేశారు. రాష్ట్ర ప్రగతే లక్ష్యంగా జనసేన, తెదేపా, భాజపా ఉమ్మడిగా సాగుతున్నాయి. రాష్ట్రం బాగుపడాలంటే వైకాపా పోవాలి.తెదేపాకు ఓటు వేసి చంద్రబాబును ముఖ్యమంత్రిని చేస్తేనే రాష్ట్రం అభివృద్ధి పథంలో పయనిస్తుంది.జగన్ రాక్షస పాలనకు చరమగీతం పాడేందుకు తెదేపా, జనసేన,



భాజపా ఏకమై పోరాటం చేస్తున్నాయి.రాము పర్యటనలో మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు , జనసేన ఇన్చార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, మాజీ వైస్ చైర్మన్ శాయిన పుష్పవతి గారు, శాయిన ప్రసాద్ ,స్వచ్ఛ ఆంధ్ర మిషన్ మాజీ వైస్ చైర్మన్ డాక్టర్ సి.ఎల్ వెంకట్రావు, మండల టిడిపి అధ్యక్షుడుకొసరాజు బాపయ్య చౌదరి ,కొడాలి రామరాజు,పురిటిపాడు టిడిపి నాయకులు కాగిత నరేంద్ర, జయ ప్రసాద్,బొర్రా మధు,మట్ట వంశి,బొర్రా ఆదిత్య,పోలగాని అర్జున్ రావు,బొర్రా వేణు గోపాల్ రావు,బొర్రా శివరామకృష్ణ,బొర్రా వాసు,పోసిన వెంకటేశ్వరరావు, చిన్నగున్నూరు నాయకులు శాయిన సత్యనారాయణ, కోటప్రోలు వెంకటరమణ, గాజుల ఏసు వాసే నాని , బేతపూడి రూబెన్ పురిటిపాడు జనసేన నాయకులు పేర్ని జగన్,కుప్పినేని శేషవాని,కొదమల గంగాధర్, మండల టిడిపి నాయకులు అడుసుమిల్లి రామ్మోహన్ రావు,కొడాలి రామరాజు,అట్లూరి స్వరూప్, గోవాడ శివ,నర సింహారావు, పొట్లూరి రవి,ఈడే మోహన్,నిమ్మగడ్డ సత్య సాయి,ఈడే కృష్ణారావు,మాదాసు నాగ వరప్రసాద్,కొసరాజు ఉపేంద్ర గుడివాడ నియోజకవర్గ టిడిపి జనసేన ముఖ్య నాయకులు, తెలుగు మహిళ, తెలుగు యువత, టిఎన్ఎస్ఎఫ్, ఐ.టీడీపీ,టీడీపీ జనసేన అనుబంధ విభాగాల నేతలు,పెద్ద సంఖ్యలో

# కొయ్యాలగూడెం మధనగోపాలస్వామి ఆలయంలో ప్రథమ వార్షికోత్సవ వేడుకలు




జనసముద్రం న్యూస్, కోయ్యాలగూడెం మండల రిపోర్టర్,ఈ.మనోహర్ ,మార్చి 22, ఏలూరు జిల్లా,కొయ్యాలగూడెం మండలం, కొయ్యలగూడెం గ్రామంలో మధనగోపాలస్వామి ఆలయంలో ప్రథమవార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరుగు తున్నాయి. చానమిల్లి ఆచార్యులు బ్రహ్మశ్రీ పాం ధసారథి క్రతువు నిర్వహించారు.. ఉదయం 6 గంటలకు 108 కలశాలతో కొయ్యలగూడెం పుర వీధులగుండా గ్రామోత్సవం నిర్వహించారు.. పెద ద్దసంఖ్యలో మహిళా భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారుసుమారు కోటి రూపాయలు వ్యయంతో Upland లోనే ఎంతో ప్రతిష్టా త్మకంగా నిర్మించిన ఈ ఆలయం నేటికీ సం వత్సరం కాలం పూర్తి చేసుకుంది అని భక్తుల ఆదరణ బాగా పెరిగింది అని ఆలయ చైర్మన్ మద్దు గోపి తెలిపారు.. పోలవరం ఎమ్మెల్యే తెల్లం బాలరాజు మరియు ఎమ్మెల్యే అభ్యర్థిని రాజ్యలక్ష్మి మదనగోపాల స్వామి వారిని ఉదయం దర్శించుకున్నారు.. 225 సంవత్సరాలు క్రితం నిర్మించిన ఈ ఆలయం నేడు ఆధునిక



హంగులతో పునర్నిర్మించారు పరిసర ప్రాంతాలలో నే ఇంతటి పురాతన ఆలయం మరెక్కడా లేదు అని ప్రముఖ ఆర్యవైశ్య నాయకులు చిరవురి శ్రీనివాసరావు అన్నారు.. గత సంవత్సర కాలం నుండి ఈ ఆలయంలో ఏర్పాటు చేసిన నరసింహస్వామి, ఆంజనేయస్వామి, వెంకటేశ్వర స్వామి , విస్వక్షేన స్వామి వార్లకు అనునిత్యం కైంకర్యాలు జరుగుతున్నాయని అలయ కమిటీ సభ్యులు కొల్లూరు శ్రీనివాస్ తెలిపారు. ఆలయ అర్చకులు సేషాచార్యులు భక్తులందరికీ ఆశీర్వచనాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు.. కొల్లూరు వీరభద్రరావు, సొలస సోమేశ్వరరావు , మద్దు రామకృష్ణ, రెడ్డి, మహిళ సంఘం, పారాయణ సంఘం సభ్యులు ఉషారాణి, తులసమ్మ మరియు వారి భక్త బృందం పాల్గొన్నారు.

# వరాల వసంతం రమజాను మాసం రమజాను మాసం గురించి ప్రత్యేక కథనం





చిట్వేలి జనసముద్రం మార్చి 22 అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం 17వ శతాబ్దంలో టిప్పు సుల్తాన్ కాలంలో నిర్మించిన చారిత్రాత్మక కట్టడమైన జామియా మసీదు మరియు మదీనా మసీదు అలాగే కుల్లియతు సాలిహత్ మదరసా నందు పవిత్ర రమజానుమాసం ప్రార్థనలు చాలా సాంప్రదాయ రీతిలో , అలాగే ఆడవారి ప్రార్థనల కోసం ప్రత్యేక పరదా వసతులతో ముస్లిం మత పెద్దలు మరియు ఉమ్మడి మసీదు కమిటీ కార్యవర్గ సభ్యులు షేక్ ఖదీర్ భాష, షేక్.గౌస్ పీర్, మహమ్మద్ గౌస్, మహబూబ్ బాషా, కార్పెంటర్ మౌలా, గాడి ఇంతియాజ్ అహ్మద్, పఠాన్ రియాజ్ ఖాన్,గాడి అల్లా బకాష్, షేక్ షబ్బీర్ బాష తదితరులు తెలియజేశారు.. ఈ సందర్భంగా జామియా మసీదు ప్రెసిడెంట్ గాడి ఇంతియాజ్ అహ్మద్ రమజాన్ మాసం మరియు చిట్వేలి ప్రాంత ఆత్మీయ సంబంధాల విశిష్టత గురించి వివరిస్తూ, రమజాను మాసపు నెలవంక కనిపించినప్పటి నుండి హిందూ ముస్లిం, పేదా,ధనికా,చిన్నా, పెద్ద అనే తారతమ్యాలు లేకుండా ఒకరినొకరు ఆలింగనం చేసుకుని రంజాన్ ముబారక్ అంటూ శుభాకాంక్షలు తెలుపుకోవడం , ఉపవాస దీక్షణాంతరం ఇఫ్తార్ విందు కలిసి భుజించడం, అదేవిధంగా ఒకరి పండుగలలో మరొకరు పాలుపంచుకొంటూ అన్నా, మామ అని వావి వరుసలతో పలకరించుకుంటూ పండుగ సందర్భంలో ఒకరినొకరు ఆహ్వానించుకుంటూ కలిసి భోజనం చేయడం ఆదినుంచి మా చిట్వేలి మండలంలో ఆనవాయితీ మరియుచారిత్రాత్మక కట్టడాలకు మతసామరస్యానికి ఆదర్శం మా ఊరు అని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. మరియు రంజాన్ మాసం విశిష్టత గురించి వివరిస్తూ ఈ రంజాన్ మాసం ఇస్లామిక్ చంద్రమాన క్యాలెండర్ లో తొమ్మిదవ నెలలో మొదలవుతుంది. రంజాన్ ప్రతి సంవత్సరం 11 రోజులు తేడాతో మారుతూ ఉంటుంది. ఈ ఏడాది మన దేశంలో రంజాన్ మార్చి 12న తేదీ నుండి మొదలయింది. మక్కాలో చంద్రుని దర్శనంపై రంజాన్ ఆధారపడి ఉంటుంది. నెలవంక ఆకారంలో చంద్రుడు మొదట సౌదీ అరేబియాలో



దర్శనమిస్తాడు. తరువాత భారతదేశం, ఇతర ప్రపంచ దేశాలలో కనిపిస్తాడు. అలా నెలవంక కనిపించాక రంజాన్ మాసం ప్రారంభమవుతుంది.రంజాన్ను 'రమదాన్' అని పిలుస్తారు. అలాగే 'ఈద్ ఉల్ ఫిత్ర' అని కూడా అంటారు. ఈ నెలలో ముస్లింలు భక్తిశ్రద్ధలతో ఉపవాసాలు ఉంటారు. దానధర్మాలు చేస్తారు. పండుగ అనేది ఏ మతానికి, కులానికి సంబంధించినది అయినా కావచ్చు, దాని వెనుక అద్భుతమైన సందేశం ఉంటుంది. అలాగే రంజాన్ పండుగ వెనుక కూడా మానవాళికి మంచి చేసే ఉద్దేశం ఉంది. ఇది క్రమశిక్షణను, దాతృత్వాన్ని, ధార్మిక చింతనను ప్రజలకు బోధిస్తుంది. ముస్లింల మత గ్రంథమైన ఖురాన్ ఈ మాసంలోనే ఆవిర్భవించిందని చెప్పుకుంటారు. అందుకే ఈ మాసం ముస్లింలకు అత్యంత పవిత్ర మాసం. ఈ మాసంలో ముస్లిం సోదరులంతా అతి పవిత్రంగా భక్తిశ్రద్ధలతో ఉపవాసాలు ఉంటారు.ఖురాన్ లో చెప్పిన ప్రకారం ఈ రమదాన్ నెలలో ఖచ్చితంగా ప్రతిరోజు ఉపవాసం ఉండాలి. దీన్ని 'రోజా' అని పిలుస్తారు. మన దేశంలోని ముస్లిం సోదరులు రాత్రి నిద్రపోయి, తెల్లవారిజామున నాలుగు గంటలకు లేచి 'సహరి' చేస్తారు. సహరి అంటే భోజనం. ఆ తర్వాత రోజంతా ఉపవాసం ఉంటారు. సాయంత్రం సూర్యాస్తమయం అయ్యాక ఇఫ్తార్ విందులో పాల్గొంటారు. ఉదయం సెహరి నుండి సాయంత్రం ఇస్తారు చేసే వరకు మధ్యలో ఎటువంటి ఆహారం తినకూడదు నీరు తాగకూడదు, ఆఖరికి ఎంగిలి కూడా మింగకుండా చాలా నిష్టగా ఉపవాస దీక్ష నిర్వహిస్తారు. ఇలా ప్రతిరోజు ఉపవాస దీక్షలు తరావి ప్రార్థనలు చిట్వేలి లోని మసీదుల నందు సుమారు 500 కు పైగా సహోదరులు, మరియు సహోదరీమణులు సుమారు 100 మందికి పైగా మదరసా నందు పరదా వసతితో ప్రార్థనలు నిర్వహిస్తున్నారు.. రమదాన్ నెలలో చెప్పుకోవలసిన మరొక విశేషం 'జకాత్'. అంటే దానధర్మాలు చేయడం. రంజాన్ నెలలో జకాత్ చేయాలని ఖురాన్ చెబుతోంది. సంపాదించిన దాంట్లో కొంత పేదలకు దానం చేయాలన్నది జకాత్ నిర్వచనం. ఇది పేదవారికి ఆర్థిక హక్కుగా కూడా చెప్పుకుంటారు. ప్రతి ధనకుడు ఇలా తన సంపాదనలో 2.5% పేదలకు దానంగా ఇవ్వాలని జకాత్ చెబుతోంది. దీనివల్ల ప్రతి ఒక్కరూ సంతోషంగా పండుగను నిర్వహించుకుంటారన్నది ఖురాన్ సారాంశం. రమదాన్ నెల... నెలవంక పొడిచాక ముగుస్తుంది. ఆ చివరి దినాన్ని ఈద్-ఉల్-ఫితర్ పండుగగా నిర్వహించుకుంటారు. ఆరోజు అందరూ కొత్త బట్టలతో అత్తరు దిద్దుకొని ఆనందంగా ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకుంటారు. ఈద్ ముబారక్ అని చెప్పుకుంటారు అని ఈ సందర్భంగా రంజాన్ మాసం మరియు చిట్వేలి ప్రాంతా విశిష్టత గురించి వారు తెలియజేశారు.





## ఉచిత మినరల్ కూలింగ్ మొబైల్ చలివేంద్రం ఏర్పాటు

## శ్రీ రామకృష్ణ సేవాసమితి అధ్యక్షులు మెట్టు గోవింద రెడ్డి

జనసముద్రంన్యూస్, మార్చి 22, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, మాచర్ల టౌన్. 22.3.2024 అనగా శుక్రవారం ఉదయం 11 గం.లకు శ్రీ రామకృష్ణ సేవా సమితి మాచర్ల వారి ఆధ్వర్యంలో ఉచిత మినరల్ కూలింగ్ మొబైల్ చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు శ్రీ రామకృష్ణ సేవా సమితి అధ్యక్షులు మరియు స్వామి వివేకానంద చారిటబుల్ ట్రస్ట్ కౌంటర్ అండ్ చైర్మన్ మెట్టు గోవిందరెడ్డి తెలిపారు. స్వామి వివేకానంద స్ఫూర్తితో మానవసేవయే మాధవసేవ అన్న ఆయన సిద్ధాంతంతో గత 20 సంవత్సరాల నుండి మాచర్ల మరియు తదితర గ్రామ ప్రజల దాహార్తిని తీర్చేందుకు మాచర్ల పట్టణంలోని ప్రధాన కూడళ్లలో చలివేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు గోవింద్ రెడ్డి తెలిపారు అంతేకాకుండా ఈ సంవత్సరం ఎక్కువమంది ప్రజల దాహార్తిని తీర్చేందుకు ఈ ఉచిత మినరల్ కూలింగ్ మొబైల్ చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు గోవిందరెడ్డి తెలిపారు. అంటే మాచర్ల పట్టణంలోని ప్రధానమైన సెంటర్లలో ఒక్కొక్క సెంటర్కు ఒక్కొక్క గంట చొప్పున కేటాయిస్తూ మాచర్ల పట్టణ మొత్తం తిరిగి ప్రజల దాహార్తిని తీర్చేందుకు ఈ ఉచిత మినరల్ కూలింగ్ మొబైల్ చలివేంద్రం బాగా ఉపయోగపడుతుందన్న ఉద్దేశంతో ప్రారంభించినట్లు గోవిందరెడ్డి తెలిపారు. స్వామి వివేకానంద సూక్తులు ఆధారంగా మానవుడే పుట్టినందుకు ఈ పేద ప్రజల కోసం సమాజం కోసం దేశం కోసం మంచి పని చేసి చనిపో అంతే కాకుండా ఎవరైతే ఇతరుల కోసం జీవిస్తున్నారో వారే నిజంగా జీవిస్తున్నారు, అన్న ఆయన సిద్ధాంతాలను అమలు చేయుటకు శ్రీ రామకృష్ణ సేవా సమితి ఎల్లవేళలా ప్రజలకు అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందించనున్నట్లు మెట్టు గోవింద్ రెడ్డి తెలిపారు .ఈ కార్యక్రమంలో శ్రీ రామకృష్ణ సేవా సమితి సభ్యులు సెక్రెటరీ పోలిశెట్టి పుల్లారావు ,షేక్ చిల్లాలు సాహెబ్ ,చింతలపూడి వెంకటేశ్వర్ రెడ్డి, మహమ్మద్ సాల్మన్ ,ముత్యాల పాపిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## అభిమాన నాయకుడు పసుపులేటికిజరిగిన ,,ఆ న్యాయానికి

## అభిమానుల రోదన

జన సముద్రం న్యూస్ తేదీ 22అల్లూరి సీతారామరాజు జిల్లాడి ఎం కె స్వామీ జిల్లా ఇంఛార్జినామి నేటెడ్ పదవులు కట్ట పెట్టడానికి సామర్థ్యం లేని నాయకుడు కాదు పసుపులేటి బాలరాజువిజన్ ఉన్నా నాయకుకుని గుర్తించలేని విధానము,, అభిమానులకు, ఘోర అవమానం జరిగిందనిఅవేదన వ్యక్తం చేస్తున్నారు.గిరిజన ముద్దు బిడ్డా పసుపులేటి!! గిరిజన ప్రాంతంలో ఎన్నో అభివృద్ధి పనులు చేసిన మరువలేని ప్రజా నాయకుడు!!ఏమిటి ఈ ఘోరం.స్థానిక ప్రజా ప్రతినిధిల ప్రమేయం లేకుండా ఇలా జరగదు అని పసుపులేటి అబిమానులు మండి పడుతున్నారు. ఎవరో మాటలు విని అధిష్టానం నిర్ణయాలు తీసుకుంటే పార్టీలో ఉన్న కార్యకర్తలు అభిమానులు పార్టీకి దూరమయ్యే అవకాశాలు లేకపోలేదు. జగన్మోహన్ రెడ్డి అనే ఒక వ్యక్తి వలన మాత్రమే పార్టీకి కట్టుబడి ఉన్నామని పసుపులేటి అభిమానులు తెలియజేస్తున్నారు. ఒకప్పుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో గిరిజన సంక్షేమ శాఖ మంత్రిగా ఉన్నప్పుడు ఖమ్మం జిల్లాకు ఇన్చార్జి మంత్రిగా కూడా ప్రాతినిధ్యం వహించిన నాయకుడు పసుపులేటి !అక్కడ ఉన్న అన్ని పార్టీల ప్రజా ప్రతినిధులతో మంచి పరిచయాలు కలిగిన వ్యక్తి అక్కడ పసుపులేటి!! బంధు వర్గం ఉన్నది. ఇది ఇలా ఉండగా,,చెన్నై అపోలో హాస్పిటల్ లో ఉద్యోగం చేస్తు,,ఎం.డి. రేడియాలజీ చదువుకున్న పసుపులేటి కుమార్తెను జడ్పీ చైర్మన్ టిక్కెట్ ఇస్తామని,,ఆశ పెట్టీ బీఫాం ఇచ్చి,, ఇచ్చి ట్లుగా వెనక్కి తీసుకున్న పరిస్థితి!ఆ విషయ ము లో అన్యాయం జరిగిందని కూడా పట్టించు కోలేదు. పార్టీ నియమ,,నిబంధనలకూ కట్టుబడి శాంతం వహిస్తూ,, ప్రతికూల పరిస్థితుల్లో కూడా పార్టీలో కొనసాగుతు,, వచ్చారు. పార్టీకి కట్టుబడి ఉన్నారు.ఇంకా!! ఎంతకాలం?మా నాయకుడు విషయ ములో పనికి రాని రాజకీయాలు చేసి అభిమానుల మనో భావాలకూ దెబ్బ తీయాలని చూస్తున్నారు స్థానిక ప్రజా ప్రతినిధులు రాజకీయాలు మానుకోండి! అనీ ప్రజల హృదయా ఆవేదన చెందుతున్నారు.ఎం. పి. గా పోటీ చేసే అవకాశం ఇస్తే మంచిదని ప్రజలుఅలోచన కలిగి ఉన్న సమయం లోప్రజల ఆశలలో నీళ్లు జల్లి న పరిస్థితిఈ విషయంలో అన్యాయం జరిగిందని చెప్పక తప్పదు. ఇప్పుడైనా జగన్మోహన్ రెడ్డి ప్రజల అభిప్రాయాలు కూడా గమనించవలసిన అవసరం ఉంది ప్రజలు ఉంటేనే ప్రజాప్రతినిధులు ప్రజలు వెంట లేకపోతే !ప్రజా ప్రతినిధులు ఎక్కడ ,,బాలరాజు అభిమానులు రోదన.అధిష్టానం బట్టి!! పార్టీకి కట్టుబడి ఉన్నాం స్థానిక ప్రజా ప్రతినిధుల బట్టి అయితే! కాదు ఈ విషయం జగన్ మోహన్ రెడ్డి తెలుసుకోవాలని ప్రజలు పత్రికా ప్రకటన ద్వార తెలియజేస్తున్నారు.



## నడిరోడ్డుపై పాఠశాల బస్సు దగ్ధం.. విద్యార్థులు సేఫ్

జనసముద్రంన్యూస్, మార్చి 22, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం,దుర్గి.దుర్గి నుంచి నెహ్రూనగర్ తండాకు వెళ్తున్న పాఠశాల బస్సులో మంటలు చెలరేగాయి. దుర్గి మండలంలోని కంచరగుంట గ్రామం వద్ద శుక్రవారం మధ్యాహ్నం ఘటన జరగ్గా.. మంటలు మొదలవగానే అందులోని 30 మంది విద్యార్థులను దించేశారు. బస్సు దుర్గి లోని ఓ ప్రైవేట్ పాఠశాలదిగా చెబుతున్నారు.విద్యార్థులు అంతా సురక్షితంగా బయటపడటంతో తల్లిదండ్రులు,పాఠశాల యాజమాన్యం ఊపిరి పీల్చుకున్నారు.



## అంగన్వాడీ కేంద్రంలో పోషణ పక్వాడ కార్యక్రమం

జనసముద్రంన్యూస్, మార్చి 22, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం,దుర్గి మండలం.

మండలంలోని ముటుకూరు సెక్టార్,ముటుకూరు గ్రామంలో గల అంగన్వాడీ కేంద్రంలో పోషణ పక్వాధా కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమం సందర్భంగా సీపీడీపీవో పిల్లల్ని ఉద్దేశించి మాట్లాడుతూ పిల్లలందరికి రైమ్స్,యాక్షన్ సాంగ్స్,ప్రీస్కూల్ సంసిద్ధత గురించి సృజనత్మాకత కార్యక్రమాలు, పిల్లలచేత వర్క్ బుక్స్ వ్రాయించారు.అలాగే సూపర్వైజర్ మాట్లాడుతూ పిల్లల తల్లిదండ్రులకు పిల్లల పట్ల అవగాహన కల్పించి పౌష్టికాహారం,చిరుధాన్యాలు, పప్పుధాన్యాలులో ఉండే పోషక విలువలు,ఆకుకూరలు, కాయకురలు గురంచి పిల్లలకి ఎక్కువగా ఎదుగుదల ఉంటుంది అని, వారు మానసిక అభివృద్ధి,సాంఘిక అభివృద్ధి గురుంచి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో సిడిపిఓ,సూపర్వైజర్, అంగన్వాడీ టీచర్లు,ఆయాలు, ఏఎన్ఎం,ఆశా వర్కర్లు, పిల్లల తల్లులు పాల్గొన్నారు.



## వైసీపీ నాయకుడి బొలెరో వాహనాన్ని తగలబెట్టిన టీడీపీ నాయకులు..... వైసీపీ నాయకుల ఆరోపణ

జనసముద్రంన్యూస్ , మార్చి 22,పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం మాచర్ల.

పట్టణంలోని 8వ వార్డుకు చెందిన వైసీపీ నాయకుడు బండారు వెంకటరామయ్య బొలెరో వాహనాన్ని రాత్రి ఒంటిగంట సమయంలో తెలుగుదేశంపార్టీ నాయకులు తగలబెట్టారని వైసీపీ నాయకులు ఆరోపించారు. సంఘటన జరగటంతో స్థానికులు చూసి మంటలు ఆర్పేశారు. ఘటనా స్థలాన్ని వై.యస్.ఆర్.సి.పి రాష్ట్ర యువజన విభాగ ఉపాధ్యక్షులు పిన్నెల్లి వెంకట్రామిరెడ్డి పరిశీలించారు. ఆయన వెంట మున్సిపల్ చైర్మన్,మాజీ మున్సిపల్ చైర్మన్ మరియు వైసీపీ నాయకులు, కార్యకర్తలు, ఉన్నారు

## కాంగ్రెస్ అధిష్టానం డాక్టర్ లకావత్ లక్ష్మినారాయణ నాయక్ కి రాజ్యసభ లేదా ఎమ్మెల్సి గా అవకాశం ఇచ్చి గిరిజన శాఖ మంత్రి భర్తీ చెయ్యాలి



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ మార్చి 22 తెలంగాణ పారా మిలిటరీ వెల్ఫేర్ సోసైటీ రాష్ట్ర కో-ఆర్డినేటర్ ,తేజావత్ రవీందర్ నాయక్గత ముప్పై ఏళ్లుగా పార్టీ బలోపేతంకొరకు అహర్నిశలు కృషిచేస్తూ కష్టకాలంలో కార్యకర్తలను అండగా నిలుస్తున్నా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు టీపీసీసీ సభ్యులు డాక్టర్ లకావత్ లక్ష్మినారాయణ నాయక్ కి రాజ్యసభ లేదా ఎమ్మెల్సీగా సమూచిత స్థానం కల్పించి గిరిజన శాఖ మంత్రిగా అవకాశం ఇవ్వాలని తెలంగాణ పారా మిలిటరీ వెల్ఫేర్ సోసైటీ రాష్ట్ర-కోఆర్డినేటర్ తేజావత్ రవీందర్ నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. డాక్టర్ వృత్తిలో ఆయన ఎన్నో సేవలు అందించారన్నారు. తన శ్రీమతి లకావత్ ధన్వాంతి 2006 -2011మధ్య కాలంలో ఉమ్మడి వరంగల్ జిల్లా పరిషత్ చేర్మెన్ గా పాలనా అందించిన అనుభవం ఆయనకు ఉందని గుర్తుచేశారు. 2018లో పాలకుర్తి నియోజకవర్గం ఇంచార్జ్ గా నియామతులై సరికొత్త వ్యూహంతో కార్యకర్తలను, పార్టీని బలోపేతంచేసి 2023 శాసన సభ ఎన్నికలో మామిడిల యశస్విని రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించడంలో కీలక పాత్ర పోసించారన్నారు. మహిళకు 50% రిజర్వేషన్, ఉద్యోగ సమాన హక్కు,జాతీయ కనీస వేతనం, అసంఘాటీత కార్మికులకు జీవిత భీమా, సరిహద్దులో కంటికి రెప్పలా కాపాడుతున్న సైనికుల సంక్షేమం, మైదాన ప్రాంత గిరిజనల కొరకు ఐటీడీఎ అలాగే మహబూబాబాద్ జిల్లా సమగ్రఅభివృధి తదితర కావకాశాల గురించి డాక్టర్ కేంద్రం నుండి అధిక నిధులు తీసుకొస్తారని అయన దిమా వ్యక్తం చేశారు. కేంద్రంలో బీజేపీకి ఎదుర్కొగాలా దిటైనా నాయకుడు ప్రజలకు అనుగుణంగా జాతీయ స్థాయి వేదికలపై తమ గళ్ళని వినిపించి నూతన సంవస్కరణలు, చట్టాలు తీసుకోరావాలంటే టీపీసీసీ సీనియర్ నాయకులు సమర్థుడైయినా డాక్టర్ లకావత్ లక్ష్మినారాయణ నాయక్ కి రాజ్యసభ లేదా ఎమ్మెల్సిగా అవకాశం కల్పించాలని కాంగ్రెస్ పార్టీ అధిష్టానంకు ఆయన కోరారు.




## ప్రపంచ క్షయ వ్యాధి నిర్మూలన పై విద్యార్థులకు వ్యాస రచన పోటీలు

జన్నారం జనసముద్రం న్యూస్:

మంచిర్యాల జిల్లా జన్నారం మండల కేంద్రంలో ప్రభుత్వ ఉన్నతపాఠశాల నందు ప్రపంచ క్షయ ఎలిమినేషన్ డే ను ప్రభుత్వ వైద్యురాలు ఉమశ్రి అధ్వర్యంలో నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రపంచ క్షయ ఎలిమినేషన్ డే ను కార్యక్రమంలో భాగంగా క్షయ వ్యాధి గుర్తించడం నివారణ మార్గాల గురించి చర్చించడం జరిగిందనిఅదేవిధంగా స్కూల్ పిల్లలచే క్షయ వ్యాధి వ్యాప్తి దాని నిర్మూలన పై వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరిగిందని అన్నారుఈ కార్యక్రమం లో పాఠశాల ఉపాధ్యాయులు జన్నారం ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రైల్వే కోడూరులో ఎలక్షన్ కోడ్ ఉల్లంగించి.. ధోబి ఘాట్ని గత రెండు రోజుల నుంచి పనులు ప్రారంభించడం

### ఒక సామాన్యుడు, రైతు. ఈ విషయాన్ని ఎమ్మార్వోకు, మరియు ఎండిఓ తో చెప్పినా

### పోలీసు వారికి విన్నవించిన.. సరైన సమాధానం చెప్పకపోవడం

### రైల్వే కోడూర్ ఎలక్షన్ ఆఫీసర్.. ఈ విషయంపై ఏచర్యలు తీసుకుంటుందో వేచి చూద్దాం అంటున్న విశ్లేషకులు






అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ రిపోర్టర్ :-మార్చి 22 అన్నమయ్య జిల్లా రైల్వేకోడూరు నియోజకవర్గంలో రైల్వే కోడూరు మండలం రాఘవరాజపురం పంచాయతీ రాచపల్లి గ్రామం నందు స్వర్గీయ కీర్తి పార్టీ వెంకట్రామరాజు కుమారుడు కీర్తి పార్టీ రాజేందర్ రాజు సర్వేనెంబర్ 75/ 8,11,12,13సి నెంబర్లో తన పొలం ఉండగా తన పొలానికి తూర్పు పక్కన వంక పరంబోకి స్థలం.. వంద సంవత్సరాల నుంచి ఇలు అనుభవంలో ఉండగా, ఇప్పుడు ఆ ఊరి హరిజనవాడకు చెందిన ఒక కాంట్రాక్టర్ సన్మారి వెంకటేశు... ఇతను



వెస్కున్న మెస్సును తీసేసి 16 సంవత్సరాల నుంచి సాకిన మామిడి చెట్టు ఒకటి, రెండు టెంకాయ చెట్లు జె సి పితో తీసివేసి ఇతను పొలంలో దోబిగాట్ కట్టాలని చదును చేసి ఎలక్షన్ కోడ్ ఉన్నా కూడా, ఎవరు మాట వినకుండా..! పని ప్రారంభించడం జరిగినది, ఈ విషయం తెలుసుకున్న రైతు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు ఇచ్చి.. రెవిన్యూ డిపార్ట్మెంట్ కు, ఎండిఓ కు, కూడా ఫిర్యాదు ఇవ్వడం జరిగింది.. వారు వచ్చి21/03/2024 తేదీన భూమి పూజ చేసి, పని చేస్తూ ఉండగా.. వీఆర్వో నిరంజన్, ఏ ఆర్ ఓ కుమార్, ఇద్దరు కూడా వచ్చి పని ఆఫ్ చేయడం జరిగినది.. 22/03/2024 మరల పని ప్రారంభించి చేస్తూ ఉండగా ఇన్ఫర్మేషన్ తెలుసుకొని రెవిన్యూ డిపార్ట్మెంట్ వారు వచ్చి పని ఆఫ్ చేయడం జరిగినది, ఎలక్షన్ కోడ్ ఉండగా కాంట్రాక్టు వర్క్ లు. మొదలుపెట్టి ఎలా చేస్తారో ప్రశ్నించగా వీఆర్వో మరియు ఏఆర్ఓ మేం ఫోటోలు తీసుకున్నాము "ఎలక్షన్ ఆఫీసర్ కి" కంప్లైంట్ చేస్తాము అని చెప్పడం జరిగినది.. ఈ విషయాన్ని రైతు రాజేందర్ రాజుని అడగ్గా నాకు ఎటువంటి నష్టపరిహారం కట్టవకుండా నా పొలానికి పైపక్క కూడా ఖాళీ స్థలం ఉండగా అక్కడ కట్టుకోండి అంటే నా పొలంలోనే కట్టాలంటూ దౌర్జన్యంగా పనులు ప్రారంభించారు.. ఎలక్షన్ కోడ్ ఉండగా పనులు చేస్తున్నారంటే రాజకీయ అండదండలతో చేస్తున్నారు, రేపు ఎలక్షన్లో కూడా దౌర్జన్యాలకు పాల్పడుతూ దిగజారుడు పనులు చేస్తారు ...!కావున నాకు నష్టపరిహారం ఇప్పించి నాకు న్యాయం చేస్తారని విలేకరుల సమక్షమున చేతులు జోడించి అడుగుతున్నాను, ఈ విషయంపై ఎలక్షన్ ఆఫీసర్..! ఆ కాంట్రాక్టర్ పైన ఎటువంటి కేసు పెడుతుందో లేక రాజకీయ పలోభాలవల్ల లుంగీ అతనిని వదిలి వేస్తుందో..? రిపోర్టర్లైన మీరు.. సామాన్య ప్రజలమైన

# ప్రపంచ మనుగడ కోసం నీటిని సంరక్షించండి

### సెయింట్ జోసెఫ్ కళాశాలలో జరిగిన ప్రపంచ జల దినోత్సవ వేడుకలు

జన సముద్రం న్యూస్,, జ్ఞానపురం, విశాఖపట్నం,మార్చ్22, నీటి ప్రాముఖ్యత గురించి అవగాహన పెంచడానికి మరియు మంచినీటి వనరుల స్థిరమైన నిర్వహణ కోసం వాదించడానికి ప్రతి సంవత్సరం మార్చి 22న ప్రపంచ నీటి దినోత్సవాన్ని జరుపుకుంటారు. ఈ సందర్భంగా సెయింట్ జోసెఫ్ మహిళా కళాశాల ఎన్ ఎస్ ఎస్ యూనిట్లు, గ్రీన్ గ్లోబ్ నేచర్ క్లబ్ ఆధ్వర్యంలో నీటిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రపంచ నీటి దినోత్సవం 2024 యొక్క థీమ్ 'శాంతి కోసం నీరు'. విద్యార్థులను ఉద్దేశించి వృక్షశాస్త్ర విభాగాధిపతి మరియు ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ కె. మాణిక్య కుమారి మాట్లాడుతూ, నీటి విషయంలో మనం సహకరించినప్పుడు సానుకూల అలల ప్రభావాన్ని సృష్టిస్తాము - సామరస్యాన్ని పెంపొందించడం, శ్రేయస్సును ఉత్పత్తి చేయడం మరియు భాగస్వామ్య సవాళ్లకు స్థితిస్థాపకతను పెంపొందిస్తాము. నీరు అనేది ఉపయోగించుకోవలసిన మరియు పోటీ పడే వనరు మాత్రమే కాదు - ఇది మానవ హక్కు, జీవితంలోని ప్రతి అంశానికి అంతర్లీనంగా ఉందని గ్రహించి మనం పని చేయాలి. ఈ ప్రపంచ నీటి దినోత్సవం సందర్భంగా మనమందరం నీటికి సంబంధించిన సమస్యలపై ఐక్యంగా ఉండాలని మరియు శాంతి కోసం నీటిని ఉపయోగించాలని, మరింత స్థిరమైన మరియు సంపన్నమైన రేపటికి పునాదులు వేయాలని ఆమె అన్నారు. గ్రీన్ గ్లోబ్ నేచర్ క్లబ్కు చెందిన మంచి సంఖ్యలో




ఎన్ఎస్ఎస్ వాలంటీట్లు మరియు బోటనీ విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. నీరు మరియు దాని పరిరక్షణపై పోస్టర్లు పట్టుకుని, విద్యార్థులు ఈ ప్రపంచ నీటి దినోత్సవం - 2024 సందర్భంగా "నీరు మన అత్యంత విలువైన సంపద! మేము నీటిని సంరక్షిస్తాము! మేము నీటిని కలుషితం చేయము! మేము నీటిని తెలివిగా ఉపయోగిస్తాము! మేము నీటిని జాగ్రత్తగా వినియోగిస్తాము! ప్రతి నీటి చుక్కను ఆదా చేస్తాం" అని ప్రతిజ్ఞ చేశారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ షైజీ విద్యార్థులు, అధ్యాపకులు మరియు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లను అభినందించారు

## కేకే రాజుని ఎదుర్కొనలేకే మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన విష్ణుకుమార్ రాజు

### విశాఖ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కేకే రాజు గారినీ ఎదుర్కొనలేక





బిజెపి మాజీ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు మహిళల పైన కేకే రాజు గారి పైన అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని విశాఖ ఉత్తర నియోజకవర్గానికి చెందిన వైసీపీ మహిళలు పలువురు విమర్శించారు. ఈ మేరకు విశాఖ ఉత్తర నియోజకవర్గ వైసిపి కార్యాలయంలో శుక్రవారం మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రి శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి గారు పరిపాలన వికేంద్రీకరణ ద్వారా అన్ని ప్రాంతాలు అభివృద్ధితోపాటు మన ఉత్తరాంధ్ర అభివృద్ధి చెందాలని సదుద్దేశంతో విశాఖను పరిపాలన రాజధాని చేద్దామని నిర్ణయించడం జరిగిందని అన్నారు. అలాంటి ఉత్తరాంధ్ర అభివృద్ధిని చంద్రబాబు నాయుడు అడ్డుకుంటున్నారు కాబట్టే ఆనాడు మా కే కే రాజు ఆధ్వర్యంలో మేమందరం చంద్రబాబు నాయుడుని విశాఖ విమనాశ్రయం లో అడ్డుకోవడం జరిగిందని అన్నారు. శ్రీ కేకే రాజు గారికి మహిళలంటే అపారమైన గౌరవమని అటువంటి వ్యక్తి పైన నియోజకవర్గం మహిళలపైన విష్ణు కుమార్ రాజు అనుచిత వ్యాఖ్యలు చాలా బాధాకరమని అన్నారు. . మీ పార్టీ నాయుకుడు సోము వీర్రాజు మోసం చేశాడని మీ పార్టీ వాళ్ళే ఫిర్యాదు చేశారంటే మీకు గానీ, మీ పార్టీ నాయుకులకు గానీ మహిళపై ఎటువంటి గౌరవం ఉందో అర్థం అవుతుందని విమర్శించారు. వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఆనంతరం విష్ణు కుమార్ రాజు పై నాలుగో పట్టణ పోలీస్ స్టేషన్లో మరియు విశాఖ ఉత్తర నియోజకవర్గ రిటర్నింగ్ అధికారికి ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో విశాఖ ఉత్తర నియోజకవర్గానికి చెందిన పలువురు మహిళలు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో వైసిపి మహిళా విభాగం జోనల్ ఇన్చార్జి పీల వెంకటలక్ష్మి, రాష్ట్ర మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు పేడాడ రమణకుమారి, కార్పొరేటర్లు సాడి పద్మా రెడ్డి, పి.ఉషశ్రీ, చల్లా రజిని కంటిపాము కామేశ్వరి, ఆళ్ల లీలావతి మరియు ఎమ్.లక్ష్మి , బి.రాధ తదితరులు పాల్గొన్నారు

# హామీలను మర్చిపోతున్న కాంగ్రెస్ ప్రభుత్వం

జన సముద్రం న్యూస్ హుజూరాబాద్ మార్చ్ 22: ఎన్నికల్లో చెప్పిన విధంగా కళ్యాణ లక్ష్మీ పథకం ద్వారా లక్ష రూపాయలతో పాటు తుల బంగారం ఇవ్వాలని హుజూరాబాద్ నియోజకవర్గం ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి హుజరాబాద్ నియోజకవర్గం లోని హన్మకొండ జిల్లా కమలాపూర్ మండలం ఉప్పల్ గ్రామంలో మానస అనే పాప పుట్టిందని చెప్పగానే వెళ్లిన హుజరాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి చూడడం జరిగింది. అనంతరంపాడి కౌశిరెడ్డి మాట్లాడుతూ.. గురువారం సాయంత్రం మండలంలోని 62 మందికి కళ్యాణ లక్ష్మీ లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేసిన అధికారులు గత ప్రభుత్వం ఇచ్చిన విధంగా లక్ష రూపాయలు చెక్కులు పంపిణీ చేయడం విడ్డూరంగా ఉందన్నారు.ఎన్నికల్లో చెప్పిన విధంగా పెళ్లయిన ప్రతి ఆడబిడ్డకు లక్ష 116 రూపాయలతో పాటు తుల బంగారం ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు గత ప్రభుత్వం కెసిఆర్ ప్రవేశపెట్టిన కళ్యాణ లక్ష్మి పథకం ద్వారా లక్ష 116 రూపాయలు ఇవ్వడం జరిగింది. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం తులం బంగారం ఇవ్వకుండా ఒక లక్ష రూపాయల చెక్కును మాత్రమే ఇవ్వడం ఏంటి అని ప్రశ్నించారు. అలాగే కెసిఆర్ ప్రభుత్వంలో ప్రభుత్వ ఆసుపత్రిలో డెలివరీ అయిన ఆడబిడ్డలకు ఆడబిడ్డ పుడితే 13000 , మగ బిడ్డ పుడితే 12 వేల రూపాయలతో పాటు కెసిఆర్ కిట్ ఇచ్చి ఇలాంటి ఖర్చు



లేకుండా ఇంటికాడ దింపి పోయేవారు. కానీ ఇప్పటి ప్రభుత్వం కెసిఆర్ కిట్ ఇవ్వకుండా డబ్బులు ఇవ్వకుండా ఏంటని అన్నారు. ప్రజలకు మేలయ్యే విధంగా పథకాల అమలు చేయాలి కానీ గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను కొనసాగించకుండా లబ్ధిదారులకు అన్యాయం చేయొద్దని అన్నారు. ఇప్పటికైనా వారు ఎన్నికల్లో ఇచ్చిన హామీల ప్రకారం కళ్యాణ లక్ష్మి పథకం ద్వారా ప్రతి ఆడబిడ్డకు లక్ష 116 తో పాటు తులా బంగారం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే పలు వివాహాలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. వీరి వెంట స్థానిక ప్రజాప్రతితులు ఉన్నారు.

## బెల్లయ్యనాయక్ ని సన్మానించిన మోకు దెబ్బ జిల్లా అధ్యక్షులు ముంజాల రాజేందర్ గౌడ్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ మార్చి 22 కాంగ్రెస్ పార్టీ ఆదివాసీ సెల్ జాతీయ వైస్ చైర్మన్ కులసంఘాల వ్యవస్థాపకులు డాక్టర్ తేజావత్ బెల్లయ్యనాయక్ తెలంగాణ రాష్ట్ర గిరిజన డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గా ఎన్నికైన సందర్భంగా.. శుక్రవారం మహబూబాబాద్ జిల్లా మోకుదెబ్బ అధ్యక్షులు ముంజాల రాజేందర్ గౌడ్ ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని బెల్లయ్య నాయక్ స్వగృహంలో బెల్లయ్యనాయక్ ని శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు మద్యల శ్రీనివాస్ గౌడ్ ప్రధాన కార్యదర్శి బూడిగే భద్ర సేన గౌడ్.. గడ్డం సమ్మయ్య గౌడ్ అధికార ప్రతినిది ముంజాల సంజీవ గౌడ్ లింగాల వీరబాద్రం గౌడ్ కురవి మండల అధ్యక్షులు గిరగని రమేష్ ప్రధాన కార్యదర్శి భర్తపురపు రమేష్ గౌడ్ పాల్గొన్నారు



## తుంగతుర్తి బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా తాళ్లపల్లి. సత్యనారాయణ ఏకగ్రీవం



తుంగతుర్తి మార్చి 22 జన సముద్రం న్యూస్ సూర్యాపేట జిల్లా తుంగతుర్తి బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా తుంగతుర్తి మండల కేంద్రానికి చెందిన న్యాయవాది తాళ్ల పెల్లి సత్యనారాయణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ మేరకు ఈనెల 20న న్యాయవాదుల సర్వసభ్య సమావేశంలో ఆయనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వైస్ ప్రెసిడెంట్ గా రమావత్ పూల్ సింగ్ నాయక్. జనరల్ సెక్రెటరీగా ఎండి పర్వీన్. జాయింట్ సెక్రటరీగా మల్లెపాక రవికుమార్. కోశాధికారిగా బి. ప్రతాప్ లు ఎన్నికయ్యారు ఈ సందర్భంగా అధ్యక్షుడు తాళ్లపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ.... ప్రస్తుతం కోర్టులో రెగ్యులర్ జడ్జి లేక అందరూ ఇబ్బందులు పడుతున్నారని న్యాయవాదుల సహకారంతో ఈ సమస్యను పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి రెగ్యులర్ జడ్జిని నియమించేందుకు తన వంతు కృషి చేస్తానని అన్నారు. అదేవిధంగా కోర్టు భవన నిర్మాణం కోసం తాను శాయశక్తుల కృషి చేస్తానన్నారు. తన ఎన్నికకు సహకరించిన తోటి న్యాయవాదులకు ధన్యవాదాలు తెలిపారు. కార్యవర్గ సభ్యులుగా గౌరవ సభ్యులు జిల్లా కుమారస్వామి. న్యాయవాదులు వజీర్. నాగరాజు. అనిల్ కుమార్. బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు. దీనితో తుంగతుర్తి మండల ఆర్యవైశ్య సంఘం సభ్యులు, మేధావులు, వివిధ పార్టీ రాజకీయ నాయకులు హర్షం వ్యక్తం చేశారు



## బిఆర్ఎస్ పార్టీని నుండికాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు

చింతపల్లి మర్చి 22(జన సముద్రం చింతపల్లి)

బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీ లో చేరికల కార్యక్రమనికి చింతపల్లి మండలం మాల్ వెంకటేశ్వర నగర్ వూరే యాదయ్య గార్డెన్లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి వర్యులు కుందూరు జానారెడ్డి,దేవరకొండ శాసనసభ్యులు నేనవత్ బాలు నాయక్,నల్గొండ పార్లమెంట్ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలు నాయక్ మాట్లాడాతూ.... దేవరకొండ నియోజకవర్గం లోని అని మండలాల గ్రామపంచాయతీ లో కాంగ్రెస్ కార్యకర్తలు అహర్నిశలు శ్రమించి కుందురు రఘు వీర్ రెడ్డి భారీ మెజారిటీతో పార్లమెంటుకు పంపాలని కాంగ్రెస్ కార్యకర్తలకు దిశ నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు అంగిరేకుల నాగభూషణం,ఎంపీపీ భవాని పవన్ కుమార్,ముచ్చర్ల యాదగిరి, వైస్ ఎంపీపీ యాదగిరి గౌడ్,మాజీ జడ్పిటిసి హరి నాయక్, దొంతం జ్యోతి రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దాసరి శ్రీనివాస్, మాజీ వైస్ ఎంపీపీ ఎరుకల వెంకటయ్య,కాయితి జితేందర్ రెడ్డి, కొర్ర రామ్ సింగ్, వినోద్ గౌడ్, రాటకొండ రుద్రమదేవి నరేంద్ర ప్రసాద్, గుండబోయిన శ్రీశైలం యాదవ్, మండల ఎంపీటీసీలు, ఈరటి మల్లేష్, సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షుడు గుండ్రటి శ్రీనివాస్ రెడ్డి, మాల్ మార్కెట్ వైస్ చైర్మన్ గోపిడి కృష్ణారెడ్డి, మిరియాల జైపాల్, మాజీ జెడ్పిటిసి జంగిటి నరసింహ, ఆలయ కమిటీ చైర్మన్ వూరే లక్ష్మణ్, మాజీ మండల పార్టీ అధ్యక్షులు గోవర్ధన్, కార్యకర్తలు అభిమానులు తరలివచ్చారు



## మహబూబాబాద్ సబ్ రిజిష్టార్ కార్యాలయంలో ఏసీబీ దాడులు

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ మార్చ్ 22 ఏసిబి ట్రాప్ లో మహబూబాబాద్ సబ్ రిజిస్టర్ కార్యాలయ అధికారి..రిజిస్టేషన్ విషయంలో డబ్బులు డిమాండ్ చేసిన మానుకోట సబ్ రిజిష్టర్ తస్లీమా.. రూ.19,200 రూపాయలు తీసుకుంటూ దొరికిన అధికారి..ఇంకా 1,72,000 వేల వివరాలు తెలియాల్సి ఉంది సోదాలు నిర్వహిస్తున్న ఏసిబి అధికారులు.. రెడ్ హ్యాండెడ్గాపట్టుకున్న ఏసీబీ ఆధికారులు.పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది..




## నీటి బొట్టు ఒడిసి పట్టు ప్రపంచ నీటి దినోత్సవం

జన సముద్రం దేవరకొండ ప్రతినిధి మార్చి 22 యాక్షన్ ఫర్ రురల్ డెవలప్మెంట్ సొసైటీ దేవరకొండ అద్వర్యంలో శుక్రవారం రోజున ప్రపంచ నీటి దినోత్సవంపై అవగాహనా కార్యక్రమము నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమములో సంస్థ అధ్యక్షులు మొహమ్మద్ ఖాజా ఖైరత్ అలీ మాట్లాడుతూ వాతావరణంలో వస్తున్నటువంటి మార్పుల ద్వారా భూగర్భజలాలు తగ్గుదల, వాటి ప్రభావంతో రైతులు మరియు ప్రజలు ఎదుర్కుంటున్న సమస్యల గురించి, నీటి సంక్షోభాన్ని పరిష్కరించడానికి మనం తక్షణ చర్యల గురించి తెలిపారు. మరియు నీటి సంరక్షణ పై దృష్టి కేంద్రీకరించడం మరియు నీటి వినియోగానికి సంబంధించిన అవగాహన కల్పించారు. నీటి కొరతతో ముందు తరాలు ఇబ్బంది పడకూడదని మనకు అందుబాటులో వచ్చిన నీతిని ఆధార్ చేసుకోవాలని అన్నారు. నీటిని బాధ్యతాయుతంగా ఉపయోగించడం గురించి, భూగర్భజలాల సంరక్షణకు వర్షపు నీటి నిల్వ గుంతలు మరియు ఇతర నీటి నిల్వ పనులను రైతులు వారి వారి పొలములలో చేపట్టవలసి ఉందని మరియు పట్టణాలలో ఉండే వారు వర్షపు నీటి నిల్వకు ఇంటి ముందు ఇంకుడు గుంతలను నిర్మించుకొని భూగర్భజలాలు సంరక్షించుకోవచ్చని తెలిపారు.ప్రస్తుతం పెరుగుతున్న ప్రపంచ జనాభాకు అనుగుణంగా అవసరమైనటువంటి నీటి సంక్షోభం సవాళ్లను పరిష్కరించడానికి నూతన సాంకేతికతలు, వినూత్న పరిష్కారాలు అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమములో మహిళలు, విద్యార్థులు సంస్థ ప్రతినిధులు బీబీఫాతిమ , మహమూద్ పాల్గొన్నరు.

## శాలివాహనులది భారత దేశాన్ని పరిపాలించిన ఘనత

### కుమ్మర శాలివాహనులు రాజకీయంగా ఎదగాలి

### ఘనంగా శాలివాహన చక్రవర్తి మహారాజ్ జయంతి వేడుకలు

జన సముద్రం దేవరకొండ ప్రతినిధి మార్చి:22 కుమ్మరి శాలివాహన సంఘం దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షులు తోటపల్లి కిరణ్, కొండమల్లేపల్లి మండల వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు శాలివాహనులది అఖండ భారతావని ఏలిన చరిత్ర అని కొండమల్లేపల్లి వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు ,దేవరకొండ నియోజకవర్గం కుమ్మరి శాలివాహన సంఘం అధ్యక్షులు తోటపల్లి కిరణ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో శాలివాహన సంఘం దేవరకొండ నియోజకవర్గం అధ్యక్షులు తోటపల్లి కిరణ్ ,కొండమల్లేపల్లి మండలం కన్వీనర్ ఏరుకొండ రాము ల ఆధ్వర్యంలో శాలివాహన చక్రవర్తి మహారాజ్ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీస్తు పూర్వం 78 సంవత్సరం నుండి 138 సంవత్సరం వరకు శత్రువులను చెండాడుతూ 60 సంవత్సరాలు అఖండ భారతావని ఏకతాటిగా ఏలిన చరిత్ర అన్నారు. తల్లి పేరును తన పేరు ముందు చేర్చుకొని గౌతమీపుత్ర శాతకర్ణ గా పేరుగాంచిన గొప్ప పాలకుడు అని ,నవీన శక సృష్టికారులు శాలివాహన వంశ మూల పురుషులు అయిన శాలివాహన చక్రవర్తి మహారాజ్ జయంతి ఉత్సవాన్ని ఈరోజు జరుపుకోవడం సంతోషకరమన్నారు. నేటి యువత శాలివాహన చక్రవర్తిని ఆదర్శంగా తీసుకొని రాజకీయంగా ముందుకు వచ్చి ఎదగాలన్నారు. కుమ్మర శాలివాహనులు నాయకత్వ లక్షణాలను పునికి పుచ్చుకొని ముందుండాలని హితవు పలికారు. త్వరలో కుమ్మరి



శాలివాహన శిక్షణ కేంద్రం ఏర్పాటు చేసి వృత్తిపరంగా ఆదుకుంటామన్నారు. కుమ్మరుల కోసం ప్రభుత్వం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి పదవులను ఇవ్వాలని డిమాండ్ చేశారు. కొండమల్లేపల్లి లో కుమ్మరి శాలివాహనుల కోసం కమిటీ హాలును నిర్మించాలని ప్రభుత్వాన్ని కోరారు .ఈ కార్యక్రమంలో నీలకంఠం రాములు , బొడ్డుపల్లి మల్లయ్య, గణపురం శంకర్ ,మాడుగుల యాదగిరి, బొడ్డుపల్లి మల్లేష్, బొడ్డుపల్లి శంకర్, తోటపల్లి వెంకటయ్య, బొడ్డుపల్లి దశరథం, బొడ్డుపల్లి సైదులు, తోటపల్లి కలమ్మ ,బొడ్డుపల్లి శంకర్, తోటపల్లి శ్రీను, బత్తుల పరమేష్, బొడ్డుపల్లి నిరంజన్, బత్తుల విజయ్, ఏరుకొండ తిరుపతయ్య, బొడ్డుపల్లి బాలకృష్ణ, ఏరుకొండ సైదులు, బొడ్డుపల్లి ముత్యాలు, తోటపల్లి శ్రీను, తోటపల్లి వెంకటేష్ ,కోమళ్ళ శ్రీను, యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

## కామేపల్లి సొసైటీ వైస్ చైర్మన్ గా గుజ్జర్లపూడి రాంబాబు

### -చైర్మన్ గా తాత్కాలిక బాధ్యతలు అప్పగింత

### -అభినందనలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

కామేపల్లి జనసముద్రం మార్చి 22 : కామేపల్లి సొసైటీ వైస్ చైర్మన్ గా పింజరమడుగు గ్రామానికి చెందిన గుజ్జర్లపూడి రాంబాబు ను శుక్రవారం ఏకగ్రీవంగా డైరెక్టర్ లు ఎన్నుకున్నారు. గతం లో చైర్మన్ గా ఉన్న తీర్థాల చిదంబరరావు పై డైరెక్టర్ లు అవిశ్వాస తీర్మానం పెట్టారు. కాగా అప్పటి వైస్ చైర్మన్ గా ఉన్న కాట్రాల రోశయ్య ను తాత్కాలిక చైర్మన్ గా బాధ్యతలు అప్పగించారు. అయితే డైరెక్టర్ లు రోశయ్య పై కూడా అవిశ్వాసం పెట్టారు. దీంతో 11మంది డైరెక్టర్ లతో అసిస్టెంట్ రిజిస్ట్రార్ సీ హెచ్ రవికుమార్ 20వ తేది న కామేపల్లి సొసైటీ కార్యాలయం లో సమావేశాన్ని ఏర్పాటు చేసి లాటరీ పద్ధతిలో దొంగల వెంకటనర్సమ్మను తాత్కాలిక వైస్ చైర్మన్, చైర్మన్ గా ఎన్నిక చేస్తూ బాధ్యతలు అప్పగించారు. అయితే వైస్ చైర్మన్ ను నియమించాలని అధికారులు ఆదేశాలు జారీ చేయడంతో 11మంది డైరెక్టర్ లతో సమావేశాన్ని ఏర్పాటు చేసి వైస్ చైర్మన్ గా రాంబాబు ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అయితే చైర్మన్ ను ఎన్నిక చేసే వరకు తాత్కాలిక చైర్మన్ గా రాంబాబు కొనసాగుతారని అసిస్టెంట్ రిజిస్ట్రార్ రవికుమార్ పేర్కొన్నారు. రాంబాబు వైస్ చైర్మన్ గా ఎన్నిక కావడం తో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గింజల నర్సింహా రెడ్డి, ఎంపిటిసి నల్లమోతు లక్ష్మయ్య,



జిల్లా నాయకులు ఏపూరి మహేందర్ కుమార్, దమ్మలపాటి సత్యనారాయణ, పుచ్చకాయల వీరభద్రం, ఎస్ కె ఫత్తే అహ్మద్, నల్లమోతు వెంకటనర్సయ్య, వరికొల్లు సైదులు, మాలోత్ బావ్ సింగ్, ప్రేమ్, తుమ్మలపల్లి వీరయ్య, బత్తుల నాగరాజు, దొడ్ల వేణు, సీ ఈ ఓ జి. నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

## నీటిని కాపాడుకుందాం మానవ మనుగడ కాపాడుకుందాం

చిట్వేలి జనసముద్రం మార్చి 22 అన్నమయ్య జిల్లా చిట్వేలు మండలం మండల కేంద్రం చిట్వేల్ ప్రపంచ నీటి దినోత్సవం సందర్భంగా డాక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ ఆహారం లేకున్నా కొన్ని రోజులు జీవించిచ్చేమో కానీ నీరు లేకుంటే జీవించలేము ఈ అనంత విశ్వంలో నీరు ప్రాణం నిలిపే అమృత ధార నీటిని నీటి వనరులను జాగ్రత్తగా సద్వినియోగం చేసుకొని ప్రాణాలు కాపాడుకుందాం నీటిని వృధా కానివ్వకండి ప్రపంచ నీటి దినోత్సవం ప్రతియటం మార్చి 22వ తేదీ జరుపుకుంటారు మంచి నీటిని కాపాడుకుందాం మానవుల మనుగడను కాపాడుకుందాం డాక్టర్ చంద్రశేఖర్ అన్నారు భారత ప్రభుత్వం ఆధ్వర్యంలోని జల్ శక్తి మంత్రిత్వ శాఖ 2019 లో జల్ శక్తి అభియాన్ ప్రారంభించింది. క్షేత్రస్థాయిలో నీటి సంరక్షణను ప్రోత్సహించడానికి ప్రజల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడానికి,



ఉద్దేశించింది. దీనిని 2019 జూలై 1 నుంచి 2019 సెప్టెంబరు 30 వరకు, 2019 అక్టోబరు 1 నుంచి 2019 నవంబరు 30 వరకు రెండు దశల్లో ఈ ప్రాజెక్టును ప్రారంభించారు. నీటి సంరక్షణ, వర్షపునీటి సంరక్షణ నిర్మాణాల నిర్మాణం, నిర్వహణ, వివిధ సంప్రదాయ జలవనరుల చెరువుల పునరుద్ధరణ, బోరుబావుల పునర్వినియోగం, రీచార్జి, వాటర్ షెడ్ అభివృద్ధి, ముమ్మర అడవుల పెంపకంపై ప్రభుత్వం దృష్టి పెట్టింది.భారతదేశంలో నీటి సంరక్షణ పద్ధతులను అవలంబించకపోతే, రాబోయే కొన్నేళ్లలో బెంగళూరు, ఢిల్లీ, హైదరాబాద్ సహా మరో 20 నగరాల్లో భూగర్భ జలాలు అడుగంటిపోతాయని నీతి ఆయోగ్ నివేదిక తెలిపింది. ఈ విపత్కర పరిస్థితిని నివారించడానికి ఏకైక పరిష్కారం, నీటి సంరక్షణ ఉన్న అన్ని పద్ధతులను అవలంబించడం, గృహముల నుంచి అడవుల వరకు మానవులు నీటి సంరక్షణ చేయడానికి ప్రతి ఒక్కరు వ్యక్తిగత స్థాయిలో చేసి నీటి సంక్షోభం నుంచి నివారణే దీనికి మార్గం.



## వైసీపీ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలోకి చేరికలు

జనసముద్రంన్యూస్, మార్చి 22, పల్నాడు జిల్లా,మాచర్ల నియోజకవర్గం , మాచర్ల.టిడిపి జనసేన ,బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి జూలకంటి బ్రహ్మారెడ్డి గారి సమక్షంలో మాచర్ల మండలం తాళ్లపల్లి గ్రామానికి చెందిన 10 ఎస్సీ కుటుంబాలు పల్నాడు జిల్లా టిడిపి ఎస్సీ సెల్ అధ్యక్షులు సాతులూరి కుమార్, టిడిపి సీనియర్ నాయకులు పసుపులేటి బ్రహ్మనాయుడు ,గుండాల శ్రీనివాసరావు యాదవ్ ,బట్టు సత్యం యాదవ్ ఆధ్వర్యంలో శుక్రవారం పార్టీ ఆఫీసులో టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం దళితులకు సంబంధించిన 27 రకాల సంక్షేమ పథకాల రద్దు, కార్పొరేషన్ ,ఎస్సీ సబ్ ప్లాన్ నిధులను రద్దుచేసి దళితులకు తీరని ద్రోహం చేసిందని భవిష్యత్తులో మా దళిత జాతి వైసీపీ ప్రభుత్వంలో అంతమవుతుందని భయంతో మేము వైసీపీ పార్టీ వీడి తెలుగుదేశం పార్టీలో చేరామని చెప్పారు. పార్టీలో చేరిన వారిలో కేతిపల్లి సంతోష్, కేతిపల్లి జాషువా, కంభంపాటి కళ్యాణ్, మాచర్ల మత్తయ్య, కంభంపాటి కమలమ్మ, కంభంపాటి సంసోను, నాగరాజు, కంభంపాటి ఏసుబాబు, పేరువాల యోహాను తదితర ఎస్సీ నాయకులు పాల్గొన్నారు.



## టీడిపి ని వీడి వైసీపీ పార్టీలోకి చేరికలు

జనసముద్రంన్యూస్, మార్చి22, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, మాచర్ల మండలం.మండలంలోని తాళ్లపల్లి గ్రామానికి చెందిన 23 కుటుంబాల వారు టీడీపీ పార్టీని వీడి వైసీపీ పార్టీలోకి చేరారు. వారికి ప్రభుత్వ విప్, పల్నాడు జిల్లా అభివృద్ధి మండలి చైర్మన్, పల్నాడు జిల్లా వై.యస్.ఆర్.సి.పి అధ్యక్షులు, మాచర్ల శాసనసభ్యులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పలువురు వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎస్ఆర్ఎస్పీ కెనాల్ లో గుర్తు తెలియని మృతదేహం లభ్యం



చొప్పదండి(జనసముద్రం న్యూస్): మండల పరిధిలోగల డి-86 రెగ్యులేటర్ వద్ద గుర్తు తెలియని మృతదేహం లభ్యమైంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం లష్కర్ గా పనిచేస్తున్న బద్దెనపల్లి కనకయ్య తన వృత్తిలో భాగంగా ఎస్సారెస్పీ కెనాల్ పరిశీలించిన సమయంలో పట్టణంలోని మర్లవాడ వద్దగల రెగ్యులేటర్ వద్ద ఒక శవం కనిపించడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు వెళ్లి పరిశీలించి శవాన్ని బయటకు తీయగా సుమారుగా వయస్సు 30 నుంచి 40 సంవత్సరాల గల గుర్తుపట్టలేని విధంగా కాళ్లు చేతులు ఊడిపోయి ఉన్న మహిళ శవం అని గుర్తించినట్లు తెలిపారు. లష్కర్ కనకయ్య ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఉపేంద్ర చారి తెలిపారు



## తెలంగాణ హ్యూమన్ రైట్స్ రాష్ట్ర అధ్యక్షుడిగా రాయల సీతయ్య

కామేపల్లి సముద్రం మార్చి 22

తెలంగాణ రాష్ట్ర హ్యూమన్ రైట్స్ అధ్యక్షులుగా రాయల సీతయ్య నియమిస్తూ ఆ సంఘం నేషనల్ చైర్ పర్సన్ డాక్టర్ ఉన్నం జ్ఞాన సుందరి ఆదేశాలు జారీ చేశారు. మండలంలోని ముచ్చర్ల గ్రామానికి చెందిన సీతయ్య ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ భారత రాజ్యాంగం లో పొందుపరిచిన మానవ హక్కుల రక్షణ సాధన కోసం నిరంతరం ప్రజల పక్షాన నిలిచి వారి హక్కులను కాపాడుతామని వెల్లడించారు. ఆపదలో ఉన్న వారికి అండగా నిలుస్తామని పేర్కొన్నారు. పట్టణ గ్రామీణ ప్రాంతాల్లో తమ హక్కులకు భంగం కలిగి విధంగా ఎవరైనా వ్యవహరిస్తే తమకు తెలపాలని విజ్ఞప్తి చేశారు . సామాజిక న్యాయం కోసం నిరంతరం పోరాడుతామని తెలిపారు. ఎవరైనా అన్యాయానికి వివక్షతకు అణిచివేతకు గురి అయితే తమను సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు